Licensed to post without Prepayment No. J/Nellore/003/15-17 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03

నెల్లూరు, 30.06.2017, శుక్రవారం సంపుటి : 37 సంచిక : 04 పేజీలు : 12, వెల : ₹ 5


కేర్
డా॥ ఆలూరు స్వరూప్ కుమార్ రెడ్డి M.D.S.
Professor - Department of Conservative Dentistry
Specialist - Cosmetic, Lasers & Implant Dentistry
సూపర్ స్పెషాలిటి దంత వైద్యశాల
పొగతోట, నెల్లూరు ✆ 9247004747
ఉచిత (క్యాష్‌లెస్) దంత వైద్యసేవలు
• రాష్ట్ర పోలీస్ ఉద్యోగులకు, కుటుంబ సభ్యులకు ఆరోగ్య భద్రత
• రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు EHS (ఎంప్లాయిస్ హెల్త్ స్కీము)

# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి

www.lawyerteluguweekly.com

## భయపెడుతున్నాడా...

# భయపడుతున్నాడా?



- బాబుకు నంద్యాల ఫీవర్
- నా సొమ్ము తిని ఓట్లేయరా అంటూ బెదిరింపులు

ఎవడబ్బ సొత్తయ్యా ఇది, నీ కొడుకు సొత్తునేమన్నా పెడుతున్నావా, మీరు తినేది ప్రజల సొమ్ము, సిగ్గుండాలి మాట్లాడడానికి... రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని ఉద్దేశించి లోక్‌సత్తా కన్వీనర్ జయప్రకాశ్ నారాయణ చేసిన వ్యాఖ్యలివి. నిజమే... ఎవరి సొత్తును ఎవరు తింటున్నారు. ప్రజల సొత్తును చంద్రబాబు తింటున్నాడా? లేక చంద్రబాబు సొత్తును ప్రజలు తింటున్నారా? చంద్రబాబు ఉండే బంగ్లా, తిరిగే హెలికాప్టర్, కూర్చునే ఛాంబర్, తీసుకునే జీతం... అంతా ఎవరి సొత్తు. ఈ రాష్ట్ర ప్రజల సొత్తు. మరి ఆయన ప్రజల సొత్తును తింటూ ఆ ప్రజలనే బద్నాం చేస్తాడా? ఆ ప్రజలనే నా సొత్తు తింటూ నాకు ఓట్లేయరా? అని బెదిరిస్తాడా?

చంద్రబాబుకు నంద్యాల ఉపఎన్నికల భయం బాగా పట్టుకుంది. ఇక్కడ ఓడిపోతే రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు ఎంత వేగంగా మారుతాయో ఆయనకు తెలుసు.

(మిగతా 11వ పేజీలో)

## అందరి చూపు ఆయన వైపే...

# మరి విపిఆర్ ఎటువైపో?

- ప్రజానేతగా రావడం ఖాయం
- లోక్‌సభకా? రాజ్యసభకా?



నెల్లూరుజిల్లా అంతటా విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, సొంతడబ్బుతోనే విద్య, వైద్యం, సాంస్కృతిక, ఆధ్యాత్మిక రంగాలలో వినూత్న కార్యక్రమాలు చేపడుతూ, గొంతెండిన పల్లెలకు గుక్కెడు నీళ్లందిస్తున్న విపిఆర్ ఫౌండేషన్ అధినేత వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రస్తుతం టాక్ ఆఫ్‌ది పాలిటిక్స్‌గా ఉన్నాడు. ఎక్కడ చూసినా ఆయన గురించే చర్చ జరుగుతోంది. ఒకప్పుడు ప్రకాశం జిల్లాలో స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి చేసిన మంచి పనులను గుర్తు తెచ్చేలా నెల్లూరుజిల్లాలో గత కొన్నేళ్లుగా కోట్ల రూపాయల ఖర్చుతో సేవాకార్యక్రమాలు చేపడుతున్న విపిఆర్ రాజకీయంగా ఎటువంటి నిర్ణయం తీసుకోనున్నాడన్నది ఆసక్తికరంగా మారింది.

(మిగతా 3వ పేజీలో)

# బాధ్యతలకు శ్రీకారం



7లో

# 'దేశం'కు ఉపయోగం లేని మంత్రులు






- ప్రభుత్వంపై పట్టుకోల్పోయిన సీఎం
- వివాదాలతో సావాసం చేస్తున్న నేతలు

తెలుగు ప్రజల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక ఎన్నో ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ఎందరో ముఖ్యమంత్రులయ్యారు. వేల సంఖ్యలో మంత్రులు వచ్చారు. ఇన్ని దశాబ్దాల రాష్ట్ర రాజకీయ చరిత్రలో మనం చూసిన మంత్రులు వేరు, ఇప్పుడు చంద్రబాబు కొలువులో చూస్తున్న మంత్రులు వేరు. గతంలో ఏ ముఖ్యమంత్రి కొలువులోనైనా ఒకరిద్దరు వివాదాస్పద మంత్రులుండేవాళ్ళు.

(మిగతా 11వ పేజీలో)

బెంగుళూరు వైట్‌ఫీల్డ్స్‌లో నెల్లూరీయుల అరుదైన ఆవిష్కరణ 216 గృహాలతో

అధునాతన నివాస ప్రాంగణం... సకల సదుపాయాల తోరణం





ఉన్నతమైన జీవనం


అధునాతనమైన వసతులు


ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి చేరువగా


వినోదజీవనానికి దగ్గరగా


సకల సౌకర్యాల జీవనం

నిర్మాణ సారధులు: నిర్మాణ రంగంలో 15 సంవత్సరాల అపార అనుభవంతో, నాణ్యత, నమ్మకం, నిజాయితీలే పెట్టుబడిగా తమ కట్టుబడిని కొనసాగిస్తూ... చెప్పిన మాటకు కట్టుబడే సంస్థగా వేలాదిమంది ఆత్మీయ అభిమానాలను చూరగొని... నేడు అపురూప హంగులతో అరుదైన ఆఫర్లతో.. అందుబాటు ధరలతో అధునాతన సౌధాలను మీ ముందు ఆవిష్కరిస్తున్న సంస్థ SMD HOMES




Sy. no. 11/2 | Next to Govt Jr College | Kumbena Agrahara | Kadugodi | Whitefield | Bangalore
M: +91 99456 50750 | smdhomes.in | sales@smdhomes.in


జాతీయ స్థాయి NEET ఫలితాలలో... అత్యధిక పర్సంటైల్‌తోపాటు అత్యధిక మెడికల్ సీట్లు సాధింపజేసి
విద్యావనంలో విరబూసిన విద్యాకుసుమం... విశ్వసాయి
VISWASAI EDUCATIONAL SOCIETY
2017 NEET లో విజయం సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల డైరెక్టర్లు
99.46 PERCENTILE K.ROHAN REDDY H.T.NO.900305163
విశ్వసాయి విద్యాసంస్థలు
99.21 PERCENTILE V.HANSITHA H.T.NO.900300149
99.17 PERCENTILE A.V.K.M.ATHREYA H.T.NO.900306313
99.14 PERCENTILE A.VYSHNAVI H.T.NO.900303468
99.12 PERCENTILE M.VEDAVYAS H.T.NO.900306829
99.12 PERCENTILE K.YESHWITHA H.T.NO.900301373
99.1 PERCENTILE S.SAMYUKTHA REDDY H.T.NO.900304480
98.98 PERCENTILE S.YUVARAJ BHARGAV H.T.NO.900301747
98.77 PERCENTILE S.HARSHITH H.T.NO.900302274
98.77 PERCENTILE Y.MUNI RAJA H.T.NO.900300008
98.62 PERCENTILE E.B.VARDHAN REDDY H.T.NO.900300184
98.62 PERCENTILE E.SAI VISHNU H.T.NO.908312844
98.46 PERCENTILE P.V.YASASWINI H.T.NO.900300654
98.41 PERCENTILE B.LOHITHA SHREE H.T.NO.900303489
98.38 PERCENTILE A.HIBA FARHEEN H.T.NO.900306619
98.29 PERCENTILE K.SAI HARSHITHA H.T.NO.900301876
98.29 PERCENTILE P.DOLLY MEGHANA H.T.NO.900301335
98.24 PERCENTILE M.GAYATHRI H.T.NO.900303175
98.2 PERCENTILE N.JEEVAN RISHI H.T.NO.900301803
98.17 PERCENTILE S.N.M.SREYA H.T.NO.900306828
98.09 PERCENTILE K.VIDHI JAIN H.T.NO.900300492
97.96 PERCENTILE B.PAVAN TEJA H.T.NO.900301750
97.93 PERCENTILE M.RAJA MOHAN REDDY H.T.NO.900306823
97.89 PERCENTILE T.RAJESWARI H.T.NO.900305392
97.83 PERCENTILE PREETHI SAMUEL. S H.T.NO.900414474
97.8 PERCENTILE N.KAVYA H.T.NO.900304734
97.8 PERCENTILE P.SARANYA H.T.NO.900305700
97.54 PERCENTILE A.KAVYA H.T.NO.900301609
97.5 PERCENTILE P.POOJA H.T.NO.900305456
97.5 PERCENTILE P.SRAVANI H.T.NO.900303197
97.43 PERCENTILE P.SAI SPANDANA H.T.NO.900300391
97.1 PERCENTILE K.PRAVEEN H.T.NO.900303570
96.88 PERCENTILE G.SARVAGNA H.T.NO.900301585
96.84 PERCENTILE M.TEJEET REDDY H.T.NO.900317054
96.76 PERCENTILE S.V.SUSWETHA H.T.NO.909101301
96.63 PERCENTILE T.BHANU PRIYA H.T.NO.900301746
96.55 PERCENTILE J.LAVANYA H.T.NO.900411354
96.5 PERCENTILE SD.SHAZIYA SULTHANA H.T.NO.900403268
96.5 PERCENTILE R.POOJA H.T.NO.909100413
96.33 PERCENTILE P.LAKSHMI DIVYA H.T.NO.900302673
96.29 PERCENTILE N.SREE SRITHA H.T.NO.900301938
96.2 PERCENTILE N.SRI HARSHA H.T.NO.900305331
95.98 PERCENTILE Y.SYAM PRASAD H.T.NO.903625509
95.94 PERCENTILE A.SIVA KESHAVA H.T.NO.900305269
95.85 PERCENTILE M.LEKNOWESH H.T.NO.900302731
95.8 PERCENTILE M.SWETHA H.T.NO.900305493
95.80 PERCENTILE M.V.SRAVYA H.T.NO.908325267
95.75 PERCENTILE P.TANISHK H.T.NO.900305694
గమనిక : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయిలో విద్యార్థుల ర్యాంకు / స్థానము
ఆధారంగా మెడికల్ సీట్లు కేటాయించబడతాయి
ఈ విజయాలు సాధించిన మా విద్యార్థిని, విద్యార్థులకు మా అధ్యాపక అధ్యాపకేతర బృందానికి శుభాభినందనలు
Dr. N. Satyanarayana, G. Krishna Mohan's
VISWASAI EDUCATIONAL SOCIETY MEDICAL ACADEMY
2018-NEET LONG TERM అడ్మిషన్లు జరుగుచున్నవి
NELLORE ❖ Annamaiah Circle, Magunta Layout
TIRUPATI ❖ Bairagi Patteda, Opp. Babu Jagzeevanram Municipal Park
Mobile : 8886770470, 9703475222, 9160670002, 9160670003, 9160670004, 9440375416, 8886667012, 13

# విపిఆర్ ఎటువైపో...?

(మొదటి పేజీ తరువాయి)



ఆయన ఏ పార్టీలో చేరతాడు? రాజ్యసభకు వెళతాడా? లేక లోక్‌సభకు పోటీ చేస్తాడా? ఇటీవలకాలంలో జిల్లా అంతటా ఎక్కువగా నడుస్తున్న రాజకీయ చర్చ కూడా ఇదే! విపిఆర్ ప్రస్తుతం ఏ పార్టీలోనూ లేడు. అలాగని కొత్తగా రాజకీయ రంగప్రవేశం చేయాల్సింది కూడా లేదు. దివంగత నేత డాక్టర్ వై.యస్.రాజశేఖర రెడ్డి మీదవున్న అభిమానం కొద్ది 2014లో ఆయన తనయుడు వై.యస్.జగన్మోహన్ రెడ్డి స్థాపించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాడు. 2014 ఎన్నికల్లో జిల్లాలోని వైకాపా ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల విజయానికి పూర్తిస్థాయిలో కృషి చేసాడు. ఆ ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి రాలేదు. అయినా కూడా విపిఆర్ కొంతకాలం వైకాపాలోనే కొనసాగాడు. ఆ తరువాత కొన్ని వ్యక్తిగత కారణా లతో ఆ పార్టీకి రాజీనామా చేసి బయటకొచ్చాడు.

ఆ తర్వాత జిల్లాలోని తెలుగుదేశం ముఖ్య నాయకులు కొందరు ఆయనను తెలుగుదేశంలో చేరేలా ఒప్పించారు. చంద్రబాబు మీదున్న గౌరవం కొద్ది ఆయన కూడా ఆ పార్టీలో చేరడానికి అంగీకరించాడు. అయితే ఆయన చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరాలని ప్రయత్నించినా రెండుసార్లు సీఎం పర్యటన రద్దు కావడంతో ఆయన దేవుడే ఇదంతా చేస్తున్నాడు, ఆయన ఎలా చెబితే అలా నడుచుకుందామనే ఉద్దేశ్యంతో అప్పటి నుండి ఏ పార్టీలో చేరకుండా తటస్థంగా ఉంటున్నాడు.

కాని వచ్చే ఎన్నికలనాటికైతే ఆయన ఏదో ఒక పార్టీలో చేరడం ఖాయం. కాకపోతే ఆ పార్టీ ఏది? ఆయన ఏ పార్టీవైపు మొగ్గు చూపుతాడన్నది పెద్దప్రశ్నగా మారింది. వివాదరహితుడు, సొంత డబ్బుతో సేవా కార్యక్రమాలు చేస్తున్న వ్యక్తి, పార్టీకి అన్ని విధాలా అండదండగా నిలిచే మనిషి, ఎటువంటి మచ్చలేదు, పార్టీలో చేర్చుకుంటే ఆయన ఇమేజ్‌తోనూ ఓట్లు పెరుగుతాయి. విపిఆర్‌తో ఇన్ని సానుకూల అవకాశాలున్నాయి.

కాబట్టే, అటు అధికార తెలుగుదేశం అధిష్టానంతో పాటు ఇటు ప్రతిపక్ష వైకాపా కూడా ఆయనను తమ వద్దకు రమ్మని ఆహ్వానిస్తున్నాయి. ఆయనను రాజ్యసభకు పంపడానికైనా లేదంటే నెల్లూరు లోక్‌సభ అభ్యర్థిగా నిలబెట్టడానికైనా ఇరు పార్టీలవైపు నుండి కూడా సంసిద్ధత వ్యక్తమవుతుంది.

## సేవ ఆయన యావ

జిల్లా సేవా సామ్రాజ్యంలో నక్షత్రంలా ప్రకాశిస్తున్న సేవాసూరీడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి. విపిఆర్ విద్య పేరుతో ఆయన అందించే ఉచిత కార్పొరేట్ స్థాయి విద్య, విపిఆర్ వైద్యం పేరుతో అందిస్తున్న వైద్యం, అంతేకాకుండా ఆధ్యాత్మిక రంగంలో వందలాది ఆలయాల నిర్మాణానికి చేయూత, తిరుపతి తిరుమల దేవస్థానాల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీవారి వైభవోత్సవాలు, అనాథపిల్లలను ఆదుకోవడం కోసం వాత్సల్య లాంటి సంస్థలకు భూరి విరాళం, వృద్ధులకు ఆసరాగా నిలవడానికి వృద్ధాశ్రమాలకు సహకారం, మానసిక వికలాంగుల వికాసానికి ప్రగతి ఛారిటీస్ వంటి సంస్థలకు ఆపన్నహస్తం... ఇలాంటివి ఇంకా ఎన్నో విపిఆర్ దానగుణానికి తార్కాణాలు.




## రా... రమ్మంటున్న అధినేతలు

### భయపడుతున్న స్థానిక నేతలు

అయితే ఇటీవల "విపిఆర్‌వికాస్" పేరుతో గ్రామీణ ప్రాంత వికాసం కోసం ఆయన చేపట్టిన కార్యక్రమాలు స్థానికంగా రెండు పార్టీల నాయకులకూ చెమటలు పట్టిస్తున్నాయి. ముఖ్యంగా పల్లెవాసుల దాహార్తిని తీర్చడానికి ఆయన మొదలుపెట్టిన వాటర్ ప్లాంట్ ఉద్యమం గ్రామీణ ప్రజల గుండెల్లో దీపాలు వెలిగిస్తుండగా, స్థానిక నేతల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తున్నాయి.

ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాలలో ప్రస్తుతం ఆయన అందిస్తున్న 'విపిఆర్ అమృతధార' పేదప్రజల దాహం తీరుస్తుంటే, కాంట్రాక్టుల ద్వారా ప్రజల సొమ్మును దోచుకుని కోట్లు ఖర్చుపెట్టి ఎన్నికల్లో గెలిచే ప్రతిపక్ష పార్టీ నాయకులకు, అటు బ్యాంకులకు ఇటు ప్రైవేట్ వ్యక్తులకు పంగనామాలు పెట్టి పబ్బంగడుపుకుంటూ తానేదో ప్రజలను ఉద్ధరిస్తానని రాజకీయ నాయకుడి అవతారమెత్తిన మరో అధికార పార్టీ నాయకుడికీ విపిఆర్ సేవలు నచ్చడం లేదు. మా నియోజకవర్గంలో మీకేం పని అంటూ విపిఆర్ ప్రతినిధులను ప్రశ్నించడం చూస్తుంటే విపిఆర్ సేవా కార్యక్రమాలు వీరి గుండెల్లో ఏ స్థాయిలో గుబులు పుట్టిస్తున్నాయో అర్థమౌతుంది. అమ్మ పెట్టాపెట్టదూ, అడుక్క తినా తిననీయదు... అన్న చందంగా వీరెలాగూ చేయకపోగా చేసేవారిని కూడా చేయనీకపోవడం విడ్డూరంగా వుంది. స్థానిక నాయకులు ఎంత వ్యతిరేకించినా ప్రజలు మాత్రం విపిఆర్‌కే మద్దతు ఇస్తున్నారు. సేవా దృక్పథంతో, సేవే లక్ష్యంగా, సేవే పరమావధిగా ప్రజల ముందుకొచ్చిన సేవా ప్రభాకరుడికి బ్రహ్మరథం పడుతున్నారు. ఈ తరుణంలో రానున్న ఎన్నికల్లో ఏ పార్టీకి విపిఆర్ విజయ ప్రస్థానం అండగా వుండబోతోందోనన్నది ఇప్పుడు సర్వత్రా వినిపిస్తున్న ప్రశ్న. ఆయన కోసం అన్ని పార్టీలూ ద్వారాలు తెరిచే వున్నాయి. మరి ఆయన ఏ పార్టీకి ఓటేస్తాడో వేచిచూడాలి. సాధారణంగా పార్టీ అభ్యర్థిత్వం కోసం వ్యక్తులు పడిగాపులు కాస్తారు, కానీ ఇక్కడ ఓ మంచి వ్యక్తి కోసం పార్టీలు గాలం వేస్తున్నాయి. నూటికో కోటికో ఒక్కరూ అని ఓ కవి వ్రాసినట్లుగా ఇలాంటి అరుదైన వ్యక్తిత్వానికి అగ్రపీఠం వేసే భాగ్యం ఏ పార్టీకి కలుగుతుందో వేచి చూడాల్సిందే!

తమను గుండెల్లో పెట్టుకుని ఆరాధించే అభిమానులను ఆదరించిన సినిమా హీరోలు నిజజీవితంలోనూ వారి గుండెల్లో హీరోలుగా నిలిచిపోతారు. మూడు దశాబ్దాల క్రితం నువ్వొస్తే తప్ప నేను పెళ్లికూతురు మెడలో తాళి కట్టనంటూ మాజీ మంత్రి టి.రమేష్‌రెడ్డి మొండికేసాడు. ఆరోజు రమేష్‌రెడ్డి ఎన్టీఆర్ అభిమాన సంఘానికి అధ్యక్షుడు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి. రమేష్‌రెడ్డి, అనూరాధల పెళ్లి జరుగుతుంది. అధికారిక కార్యక్రమాల వల్ల ఎన్టీఆర్ హైదరాబాద్‌లో వుండిపోయాడు. ఎన్టీఆర్ వస్తేనే అనూరాధ మెడలో తాళి కడతానని ప్రతిజ్ఞచేసాడు రమేష్‌రెడ్డి. దీంతో చేసేదేమీ లేక అభిమానిదెబ్బకు అంతటి నందమూరి తారకరాముడే హుటాహుటిన నెల్లూరొచ్చాడు.

# అభిమాని పిలిచె...

- శీనయ్య ప్రమాణస్వీకారోత్సవానికి బాలయ్య



సేమ్ సీన్ రిపీట్... కాకపోతే ఇప్పుడు పెళ్లి కాదు. ప్రమాణస్వీకారోత్సవం. నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(నుడా) తొలిఛైర్మెన్‌గా తెలుగుదేశం నెల్లూరు నగర ఇన్‌ఛార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని నియమించడం జరిగింది. ఈ పదవికి జిల్లాలో పలువురు నాయకులు పోటీ పడ్డప్పటికీ నందమూరి బాలకృష్ణ ఆశీస్సులతో శీనయ్యకు ఈ పదవి వచ్చింది. అయితే తనకు పదవి ఇప్పించిన నందమూరి బాలకృష్ణ సమక్షంలోనే పదవీ ప్రమాణస్వీకారం చేయాలని పంతంపట్టాడు కోటంరెడ్డి. చివరకు ఈ నెల 30వ తేదీన రావడానికి బాలకృష్ణ అంగీకరించడంతో ఆరోజునే నుడా ఛైర్మెన్‌గా తన ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని పెట్టుకున్నాడు. ఈ విధంగా బాలయ్య సమక్షంలో ప్రమాణస్వీకారం చేయాలనుకున్న తన ఆశను నెరవేర్చుకుంటున్నాడు.

జూన్ 30వ తేదీ సాయంత్రం 6గంటలకు నెల్లూరు నర్తకి సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద 'నుడా' ఛైర్మెన్‌గా కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ప్రమాణస్వీకారోత్సవ సభ జరుగనుంది. 5గంటలకు విఆర్‌సి నుండి తెలుగుదేశం కార్యకర్తలు, బాలయ్య అభిమానులతో ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీర్యాలీ నిర్వహించనున్నారు. ప్రమాణస్వీకారోత్సవ సభకు ముఖ్యఅతిథిగా యువరత్న నందమూరి బాలకృష్ణ, మంత్రులు ఆకే అమర్‌నాథ్‌రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పి.నారాయణలతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం నాయకులు పాల్గొననున్నారు.

# జ్వరాలతో ఏ ఒక్కరు మరణించినా సహించం

### - వైద్యాధికారులకు జిల్లా కలెక్టర్ హెచ్చరిక



సీజనల్ వ్యాధులు, జ్వరాలతో జిల్లాలో ఏ ఒక్కరు మృతిచెందినా సహించేది లేదని, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆర్.ముత్యాలరాజు హెచ్చరించారు. బుధవారం ఆయన అధికారులతో సమావేశం నిర్వహించి సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. గత కొద్దిరోజులుగా జిల్లాలో వర్షాలు కురుస్తున్నందువల్ల ప్రాణాంతక వ్యాధులైన మలేరియా, డెంగీ తదితర వ్యాధులు ప్రబలకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఓ.పి, ఐ.పి రిజిస్టర్లను ఎప్పటికప్పుడు పరిశీలించి, జిల్లాలో ఇప్పటిదాకా ఎన్ని కేసులు నమోదయ్యాయో తనకు నివేదిక ఇవ్వాలన్నారు. సీజనల్ వ్యాధులపై ఫిర్యాదులు, సమాచారం తెలుసుకునేందుకు వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అపెడిమిక్ సెల్‌ను ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదుదారు మాట్లాడే ప్రతి మాట రికార్డు కావాలన్నారు. అపెడిమిక్ సెల్ టెలిఫోన్ నంబర్లు 0861-2300210, 9618232115 లకు ఎవరైనా ఫిర్యాదు చేయవచ్చని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.




# శ్రీ షిర్డి సాయిబాబా గురుపూర్ణిమ మహోత్సవ ఆహ్వానము

నెల్లూరు, ట్రంకురోడ్డు, గాంధీనగర్‌లోని శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో సాయిబాబా గురుపూర్ణిమ మహోత్సవాలు

తేది.09-07-2017 ఆదివారము నుండి తేది. 18-07-2017 మంగళవారము వరకు జరుగును.

తేది. 09.7.2017 ఆదివారము నుండి 15.7.2017 శనివారము వరకు ప్రతి రోజూ ఉదయం 7-00గం.ల నుండి బాబా వారికి మహన్యాసపూర్వక ఏకాదశరుద్రాభిషేకములు, అష్టోత్తర సహస్రనామ పూజలు జరుగును. పై పూజలలో పాల్గొనదలచిన భక్తులు మందిర గుమస్తా వద్ద 75రూ/- చెల్లించి తగిన రసీదు పొంది పై పూజలలో పాల్గొని శ్రీ బాబా వారి తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా కోరుతున్నాము.

తేది. 09.7.2017 ఆదివారము నుండి 15.7.2017 శనివారము వరకు ప్రతిరోజు సా॥ 6.30 నుండి సామూహిక లలితా సహస్రనామ పారాయణము తదుపరి హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమములు జరుగును.

తేది. 15.7.2017 శనివారము సాయంత్రం శ్రీ బాబావారికి పుష్పయాగము జరుగును.

నగరోత్సవం: తేది.17-7-2017 సోమవారము సా॥6.00గం.లకు నగరోత్సవము జరుగును.

అన్నదానం : తేది.18-07-2017 మంగళవారము మధ్యాహ్నం గం॥ 12-00లకు శ్రీ బాబా వారికి అత్యంత ప్రీతికరమైన అన్నదాన కార్యక్రమం జరుగును.

ఇట్లు: కార్యవర్గము

శ్రీ షిర్డి సాయిబాబా మందిరం

గాంధీనగర్, ట్రంకురోడ్డు, నెల్లూరు. ఫోన్. 2327771.

## 'ప్రభా'తం

# ఈ బంధం... మరింత దృఢంగా...



ప్రపంచంలోనే రెండు అతిపెద్ద ప్రజాస్వామ్యదేశాల అధినేతలు ఎంతో ఆనందంతో.. ఆత్మీయతతో కలుసుకుని, పరస్పరం స్నేహాభిమానంతో చర్చించుకోవడం, శ్వేతసౌధంలో ప్రధాని మోడీకి అపూర్వమైన స్వాగతం లభించడం ఎంతైనా అపూర్వం. ఇరుదేశాలూ ఉగ్రవాదంపై పోరుకు కంకణబద్ధులు కావడం చరిత్రాత్మకం. ప్రధాని మోడీ అమెరికా పర్యటనతో అమెరికా-భారత్‌ల స్నేహపరిమళాలు మరింతగా గుభాళించడం శుభ పరిణామం. భవిష్యత్తులోనూ భారత్‌కు ఇది ఎంతైనా శుభదాయకమే!

ప్రపంచంలోనే రెండు అతిపెద్ద ప్రజాస్వామ్యదేశాల అధినేతలు ఎంతో ఆనందంతో.. ఆత్మీయతతో కలుసుకుని పరస్పరం గౌరవం, ప్రేమాభిమానాలను పంచుకున్న దృశ్యం.. ఎంతైనా అపూర్వం, చరిత్రాత్మకం. భారత ప్రధాని నరేంద్రమోడీ అమెరికా పర్యటన సందర్భంగా, అగ్రరాజ్యమైన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, మోడీని ఘనంగా స్వాగతించి.. చిరునవ్వులు చిందిస్తూ కరచాలనం చేసి ఆత్మీయంగా ఆలింగనం చేసుకోవడం, పరస్పర ప్రేమానుబంధంతో ఇరువురు దేశాధినేతలు సంతోష కరమైన వాతావరణంలో ఇరుదేశాల ప్రగతికి దోహదం చేసే అనేకవిషయాలు ముచ్చటించుకోవడం విశేషం. అగ్రరాజ్యమైన అమెరికా నుంచి గతంలో ఎన్నడూ లేనివిధంగా భారత ప్రధాని నరేంద్రమోడీకి శ్వేతసౌధంలో ఎంతో ఘనంగా.. ఆత్మీయంగా ఘనస్వాగతం లభించడం.. ఓ అద్భుత ఘట్టమనే చెప్పవచ్చు.

పొరుగుదేశాల్లోకి ఉగ్రవాదాన్ని ఎగుమతి చేస్తున్న పాకిస్తాన్ క్షుద్ర వ్యూహాలను ఈ సందర్భంగా భారత్ అమెరికాలు తీవ్రంగా గర్హించడం, సీమాంతర ఉగ్రవాదానికి తన భూభాగాన్ని ఎవరూ ఉపయోగించుకోకుండా చూసుకోవాలని పాక్‌కు సూచించడం, ఉగ్రమూకలను ఉపేక్షిస్తే సహించేది లేదంటూ హెచ్చరించడం ద్వారా భారత్-అమెరికాలు ఉగ్రవాదంపై ఉమ్మడిపోరుకు మరింత సంకల్పదీక్షతో కంకణం కట్టుకున్నట్లే. దీంతోపాటు అనేక అంశాలపై సానుకూల చర్చల ద్వారా మోడీ అమెరికాతో మైత్రీభావాన్ని మరింతగా పెంపొందించడం విశేషం. అదేవిధంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా మోడీ పట్ల ఎంతో ఆదరణ చూపడం హర్షదాయకం. మోడీ రాక కోసం శ్వేతసౌధంలో స్వాగతం పలికేందుకు తామంతా ఎదురుచూస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందస్తుగానే ట్వీట్ చేయడం దగ్గరనుంచి మోడీ అమెరికా పర్యటన పూర్తయ్యేదాకా ట్రంప్-మోడీల ఆత్మీయతానుబంధం విశ్వవ్యాప్తంగా అందరినీ మంత్రముగ్ధుల్ని చేసిందంటే అతిశయోక్తి కాదు. అమెరికా అధ్యక్షునిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించాక తొలిసారిగా ఆ దేశ పర్యటనకు వెళ్ళిన ప్రధాని మోడీ రాకపట్ల ట్రంప్, ఆయన సతీమణి మెలానియా ఎంతో ఆత్మీయత వ్యక్తం చేయడమే కాక, మోడీ తనకు అసలైన మిత్రుడని, ఒక నిజమైన మిత్రుడితో ముఖ్యమైన వ్యూహాత్మక అంశాలను చర్చించబోతున్నామని ట్రంప్ ట్వీట్ చేయడం ఎంతో విశేషం. ఒక్క మాటలో చెప్పాలంటే భారత ప్రధాని మోడీకి అమెరికాలో అంచనాలకు మించిన ఆదరణే లభించింది. ఈ పరస్పర స్నేహానుబంధమే ఇరుదేశాల సుదృఢ మైత్రి మరింత బలోపేతం అయ్యే దిశగా సాగింది.

అంతేకాదు, పాక్ ప్రేరేపణతో ఉగ్రకార్యకలాపాలు నిర్వహిస్తున్న కశ్మీర్ ఉగ్రవాద సంస్థ హిజ్బుల్ ముజాహిదీన్ అధినేత సయ్యద్ సలాహుద్దీన్‌ను అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా విదేశీవ్యవహారాలశాఖ ప్రకటించడం, మోడీ అమెరికాలో అడుగుపెట్టకముందే ఈ ప్రకటన రావడం మోడీకి అమెరికా ఇచ్చిన ఒక ముందస్తు చిరుకానుకే అనుకోవచ్చు. భారత్, అమెరికా రెండూ ఉగ్రవాద ముప్పును ఎదుర్కొంటున్న దేశాలే కనుక, ప్రపంచంలో ఉగ్రవాదం ఎక్కడ, ఏ రూపంలో వున్నా నిలువునా పాతరేసేందుకు రెండు దేశాలూ ఈ సందర్భంగా కంకణం కట్టుకోవడం అన్నిటికన్నా ఆనందదాయకమైన ముఖ్యవిశేషం. అందుకే, భారత్ అమెరికాల మధ్య వున్న వ్యూహాత్మక సంబంధాల తర్కం వివాదరహితమైనదని, ప్రపంచాన్ని ఉగ్రవాదం, విప్లవభావజాలం, సంప్రదాయేతర దాడుల నుంచి రక్షించడంపై రెండు దేశాలూ అత్యంత శ్రద్ధ తీసుకుంటున్నాయని, అమెరికాకు చెందిన వాల్‌స్ట్రీట్ జర్నల్ దినపత్రికలో ప్రధాని మోడీ రాసిన వ్యాసంలో పేర్కొన్నారు. అగ్రరాజ్యమైన అమెరికా, అతిపెద్ద ప్రజాస్వామిక దేశమైన భారత్‌ల మధ్య స్నేహానుబంధం వృద్ధి చెంది భాగస్వామ్య స్థాయికి ఎదిగిందని, పౌర అణురంగం, రక్షణ రంగం, శాస్త్ర సాంకేతిక రంగాల్లోను, ఆర్థిక వాణిజ్య రంగాల్లోనూ సహకారానికి, ఉగ్రవాదంపై పోరు విషయంలోనూ ఉమ్మడిగా కలసి పనిచేసేందుకు మార్గం సుగమమైందని, ఈ రెండు దేశాలు కలసి పనిచేస్తే ప్రపంచానికెంతో ప్రయోజనకరమని ప్రధాని మోడీ స్పష్టం చేయడం ప్రపంచవ్యాప్తంగా అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. ప్రపంచాన్ని వణికిస్తున్న ఉగ్రవాదాన్ని అంతమొందించే విషయంలో ఇరుదేశాలు కృత నిశ్చయంతో వున్నాయని స్పష్టంగా చెప్పడం ద్వారా ఉగ్రవాదులకు ప్రధాని మోడీ గట్టి హెచ్చరికే చేశారు. ఇలా..అడుగడుగునా మంచి నిర్ణయాలతో, భారత్-అమెరికాల మధ్య సుదృఢబంధాన్ని పెనవేస్తూ మోడీ పర్యటన ఎంతో హుందాగా సాగింది. ప్రధాని మోడీకి అమెరికా అధ్యక్షుడు ఇచ్చిన అపూర్వమైన గౌరవ మర్యాదలు, ఆత్మీయతతో అతిథ్యం ఇచ్చిన తీరు ప్రపంచంలో మనదేశం ప్రాధాన్యత బాగా పెరుగుతోందనడానికి చక్కని నిదర్శనమనే అనుకోవచ్చు. అయితే, అమెరికాలో భారతీయులకు సమస్యగా మారిన హెచ్1 బి వీసాలపైనా, భారతీయుల ఉద్యోగాలపైనా ఈ సందర్భంలో ఇరుదేశాల నేతల మధ్య చర్చకు వచ్చి ఏదైనా వెసులుబాటు కలుగుతుందేమో అని ఆశించినవారి ఆశలు నిరాశలే అయ్యాయి. ఈ విషయం అసలు ప్రస్తావనకే రాకపోవడం నిరాశాజనకమే అయింది. అయితే, భవిష్యత్తులోనైనా ఇరు దేశాధీశుల సంప్రదింపుల్లో ఈ సమస్య ఒక కొలిక్కివస్తుందని అందరూ ఆశతో ఎదురుచూస్తున్నారు.

ఏదేమైనా, అమెరికా అధ్యక్షుని సాదరపూర్వక ఆదరణతో, అనేక అంశాల పట్ల ఇరుదేశాల సౌహార్ద్ర పూరితమైన చర్చలతో ప్రధాని మోడీ అమెరికా పర్యటన ఆసాంతం దిగ్విజయమైంది. అమెరికాతో మన అనుబంధం మరింత గాఢంగా పెనవేసుకున్నట్లయ్యింది. ఈ పరిణామాలు భారత్‌కు ఎంతో శ్రేయోదాయకం.. అంతేకాదు, భవిష్యత్‌లోనూ ఈ స్నేహానుబంధం భారత్‌కు ఎంతైనా... శుభదాయకమేనని వేరే చెప్పనక్కర లేదు.

# శివారులో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లు




నెల్లూరు నగర శివారు ప్రాంతం కొత్తూరు శ్రీలంక కాలనీకి సమీపంలో నెల్లూరు నార్త్, సౌత్ పోలీస్‌స్టేషన్లను ఆదివారం ఏఎస్పీ శరత్‌బాబు ప్రారంభించారు. ఇక నుంచి నెల్లూరు నార్త్, సౌత్ పరిధిలో ప్రమాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, లైసెన్స్ లేని వాహనాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనాలను కొత్తూరుకు తీసుకెళ్లాలి. కాగా, నెల్లూరు నగరంలో తీవ్రంగా ఉండే ట్రాఫిక్ సమస్యను కట్టడి చేయాల్సిన స్టేషన్‌ను శివారు ప్రాంతాలకు తరలించడంతో ట్రాఫిక్ సమస్య మరింత జఠిలమయ్యే అవకాశం ఉంది. నగరంలో ఏదైనా సంఘటన జరిగితే ట్రాఫిక్ పోలీసులు స్టేషన్ నుంచి ఘటనా స్థలానికి చేరుకోవడానికి ఆలస్యం అవుతుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొత్తూరులో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభించినా అంత దూరం వెళ్ళేందుకు ట్రాఫిక్ పోలీసులు సుముఖత వ్యక్తం చేయడంలేదని సమాచారం. ఇటీవల నిర్మించిన ఈ భవనంలోకి వచ్చేందుకు అధికారులు ఎవ్వరూ ఆసక్తి చూపకపోవడంతో ట్రాఫిక్‌కు కేటాయించారనే ఆరోపణలు వినవస్తున్నాయి. దీనివల్ల తమ విధులకు ఆటంకం కలుగుతుందని సిబ్బంది వాపోతున్నారు. దీనిపై ఉన్నతాధికారులు ఆలోచించి నగరంలోనే ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో క్రైమ్స్ ఓఎస్‌డి విఠలేశ్వర్, ఎస్‌బి డిఎస్పీ కోటారెడ్డి, నెల్లూరు నగర, రూరల్ ట్రాఫిక్ డిఎస్పీలు జి.వెంకటరాముడు, తిరుమలేశ్వరరెడ్డి, సౌత్ ట్రాఫిక్ డిఎస్పీ రామారావు, మహిళా పోలీస్‌స్టేషన్ డిఎస్పీ శ్రీనివాసాచారి, ట్రాఫిక్ సిఐ వెంకట్రావు పాల్గొన్నారు.

# ఎస్‌కెబి నిత్యావసర సరుకులు పంపిణీ



సామాజిక సేవలో భాగంగా ఎస్‌కెబి ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ మాసం శుభ సందర్భంగా వందమంది పేద ముస్లిం మహిళలకు, వృద్ధులకు చీరలు, వస్త్రాలు, సేమియా, చక్కెర, నూనె ట్రస్ట్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్ అల్లాఉద్దీన్ తన మిత్రమండలితో కలిసి నెల్లూరు జనార్ధన్‌రెడ్డి కాలనీలో ట్రస్ట్ కార్యాలయంలో పంపిణీ చేశారు. అబ్దుల్ రషీద్, ఆదినారాయణ, అమీర్, రెహమాన్, రబ్బాని, అబ్దుల్లా, బాషా తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ ఎంపికలు 2న

అండర్-16 విభాగం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలకు ఈ నెల 2న ఎంపికలు జరుగుతాయని, నెల్లూరులోని ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలోని క్రికెట్ మైదానంలో జరిగే ఈ ఎంపికల్లో పాల్గొనేందుకు ఆసక్తివున్న క్రీడాకారులు డ్రెస్‌కోడ్‌తో పాటు, ధృవీకరణ పత్రాలతో హాజరు కావాలని క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.




## తిరుపతి ఎంపి స్పందించాలి

తిరుపతి లోక్‌సభ పరిధిలోని గూడూరు, వెంకటగిరి, సూళ్ళూరుపేట, సర్వేపల్లి నియోజకవర్గాల పరిధిలోని కొన్ని వందలమంది పెరికబలిజ కులస్థులు బిసి-బి కుల ధృవీకరణ పత్రాల కోసం అవస్థలు పడుతున్నారు. ఈ నియోజకవర్గాల పరిధిలోని విద్యార్థులు విద్య, ఉద్యోగ అవకాశాలను నష్టపోతున్నారు. ఎంసెట్, ఇ-సెట్, పాలిటెక్నిక్, టిటిసి, పీజీ కౌన్సిలింగ్‌కు వెళ్లాలంటే చాలా ఇబ్బంది పడుతున్నారు. తిరుపతి ఎంపి వరప్రసాద్ ఈ సమస్యపై స్పందించాలి. జిల్లా మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పి.నారాయణ, జిల్లా కలెక్టర్ ముత్యాలరాజుతో చర్చించాలి. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి కూడా ఈ సమస్యను తీసుకెళ్లి పెరిక బలిజలకు న్యాయం చేయాలి.

**ఆర్.రాఘవి, వెంకటగిరి.**

## అద్వానీకి ద్రోహం!

రాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక విషయంలో బీజేపీ నాయకత్వం గురుద్రోహానికి పాల్పడింది. రాష్ట్రపతికి అన్ని అర్హతలున్న అద్వానీని పక్కనపెట్టడమేంటి? బీజేపీవాళ్ళ కంటే కాంగ్రెస్‌వాళ్ళే నయం. సీనియార్టీని గౌరవించి ప్రణబ్‌ముఖర్జీని రాష్ట్రపతిని చేశారు. కాంగ్రెస్ పురోభివృద్ధికి ఆయన చేసింది ఏమీ లేదు. కాని, అద్వానీ రామరథ యాత్ర లేకుంటే బీజేపీయే లేదు. కాని, బీజేపీని ఈ స్థాయిలో నిలబెట్టిన అద్వానీని మాత్రం పార్టీ నాయకులు నిలువునా వంచించారు.

**సి.రాజీవి, నెల్లూరు.**

## సొంత ఆస్తులమ్మి వేయించారా?

నేనేసిన రోడ్డు మీద తిరగాలన్నా, నేనిచ్చే పింఛన్ తీసుకోవాలన్నా నాకే ఓట్లేయాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడడం విడ్డూరంగా వుంది. తన తండ్రి తాతలు ఇచ్చిన ఆస్తులేమన్నా అమ్మి చంద్రబాబు నాయుడు రోడ్లు వేయిస్తున్నాడా? పింఛన్‌లు ఇస్తున్నాడా? ఇంకా ఒకరకంగా చెప్పాలంటే ప్రజల డబ్బునే ఆయన అనుభవిస్తున్నాడు. ప్రజలకు ఆయన ఋణపడి వుండాలేగాని, ప్రజలు ఆయనకు ఋణపడి లేరు. ఏ నాయకుడు కూడా సొంత ఆస్తులు అమ్మి అభివృద్ధి పనులు చేయరు. కాకపోతే వారు చేపట్టే కార్యక్రమాలను బట్టే ప్రజలు అభిమానం చూపిస్తుంటారు. వై.యస్ సీఎం అయ్యాక ఆరోగ్యశ్రీ వంటి పథకాలు చేపట్టి ప్రజల గుండెల్లో దేవుడైతే, చంద్రబాబు మాత్రం ప్రజలకు సంబంధంలేని సింగపూర్ రాజధాని పెట్టుకుని వ్యతిరేకత తెచ్చుకున్నాడు.

**జి.థామస్, నెల్లూరు.**

## ఉత్సాహంగా ప్లీనరీలు...



# వైకాపాలో సమరోత్సాహం!

ఏ పార్టీకైనా జెండాలు మోసే కార్యకర్తలే పునాదులు. కార్యకర్తల బలం వున్నంత కాలమే ఏ పార్టీ అయినా మనుగడ సాగించగలుగుతుంది. అలాంటి కార్యకర్తలను సంపాదించుకోవడానికి, వున్న కార్యకర్తలను నిలబెట్టుకోవడానికి పార్టీ వేదికలపై జరిగే కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతుంటాయి.

జిల్లాలోని 10అసెంబ్లీ నియోజకవర్గాల్లో జరిగిన వైసిపి ప్లీనరీ సమావేశాలు పార్టీ కార్యకర్తలలో సమరోత్సాహాన్ని నింపాయి. పది నియోజకవర్గాల ప్లీనరీలతో పాటు జిల్లా స్థాయి ప్లీనరీ కూడా విజయవంతం కావడం పార్టీ శ్రేణుల్లో ఆత్మ విశ్వాసాన్ని నింపాయి. పది నియోజకవర్గాల ప్లీనరీలతో పాటు జిల్లా స్థాయి ప్లీనరీ కూడా విజయవంతం కావడం పార్టీ శ్రేణుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది.



ఇటీవలే జిల్లాలో తెలుగుదేశం పార్టీ మినీమహానాడులు జరిగాయి. ఆ కార్యక్రమాలకు ప్రజలు స్వచ్ఛంధంగా తరలి వచ్చిన దానికంటే అధికారపార్టీ కాబట్టి బలవంతంగా వచ్చిన బాపతు ఎక్కువ. కాని వైసిపి ప్లీనరీలకు ఎక్కడా జనాన్ని తోలింది లేదు. ప్రలోభాలు పెట్టి పిలిచిందీ లేదు. నెల్లూరు రూరల్, నెల్లూరు నగరం, కోవూరు, కావలి, ఉదయగిరి, ఆత్మకూరు, వెంకటగిరి, సర్వేపల్లి, సూళ్లూరుపేట, గూడూరు ప్లీనరీలన్నీ విజయవంతమయ్యాయి. జిల్లాలో పార్టీ కేడర్ చెక్కు చెదరలేదు. గత ఎన్నికలతో పోలిస్తే జిల్లాలో పార్టీ బలం ఇంకా పెరిగేవుంది. ఈ ఎన్నికల యుద్ధంలో కార్యకర్తలే సైనికులు, సైన్యాధ్యక్షులు. కాబట్టి నియోజకవర్గాల వారీగా బూత్ కమిటీలు, మండల కమిటీలతో కార్యకర్తలకు ఇప్పటి నుండే బాధ్యతలు అప్పగించి ఎన్నికల నాటికి వారిని సర్వసన్నద్ధం చేయాల్సి వుంది.



# ఆగని రాకెట్లు

## వరుసగా సూపర్‌హిట్లు!

***విజయవంతమైన ఉపగ్రహాల ప్రయోగానికి 'ఇస్రో' కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఇటీవల కాలంలో ఇస్రో వరుసబెట్టి వదులుతున్న రాకెట్లన్నీ కూడా సూపర్‌హిట్లే! అంతరిక్ష ప్రయోగాలలో ఒక్కో రాకెట్ ఒక్కో మలుపుగా ఉంటోంది.***

ఈమధ్య వరుస రాకెట్ల ప్రయోగాలతో నెల్లూరుజిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధావన్ అంతరిక్ష ప్రయోగ కేంద్రం(షార్) సందడిగా ఉంటోంది. మొన్నటికి మొన్న జిఎస్‌ఎల్‌వి రాకెట్ సక్సెస్ మరుగున పడక ముందే తాజాగా జూన్ 23వ తేదీ పిఎస్‌ఎల్‌వి-సి38ను ప్రయోగించి విజయపరంపరను కొనసాగించింది. 23వ తేదీ ఉదయం 9.29 గంటలకు షార్ సెంటర్ నుండి ప్రయోగించిన పిఎస్‌ఎల్‌వి-సి38 పూర్తిగా విజయవంతమైంది. 23.20 నిముషాల ప్రయోగకాలంలో మొత్తం 31ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలలో ప్రవేశపెట్టింది. వీటిలో రెండు స్వదేశీ ఉపగ్రహాలతో పాటు 29 విదేశీ ఉపగ్రహాలున్నాయి. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో ప్రపంచ వ్యాప్తంగా ఇస్రో అంతరిక్ష వాణిజ్యావకాశాలు మెరుగుపడ్డాయి. ఇస్రో ప్రయోగాలపై ప్రపంచ దేశాలకు నమ్మకం పెరిగింది. అతితక్కువ ఖర్చుతో ఆయా దేశాల ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టే సంస్థగా ఇస్రో గణతికెక్కింది. ఈ ప్రయోగంతో 'ఇస్రో' అంతరిక్షంలోకి పంపించిన విదేశీ ఉపగ్రహాల సంఖ్య 209కి చేరడం విశేషం.



## ఆత్మకూరు ఇచ్చినా...

# 'ఆనం'దం అంతంతే!



ఆనం రామనారాయణరెడ్డి తెలుగు దేశంపార్టీలో చేరాక ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బాధ్యతలు ఇచ్చారు. ఆయనకు ముందు ఇన్‌ఛార్జ్‌గా ఉన్న గూటూరు కన్నబాబును పక్కనపెట్టడం తెలిసిందే! ఆనం ఇన్‌ఛార్జ్ అయితే ఆత్మకూరు నియోజకవర్గంలో పెను రాజకీయ మార్పులు చోటుచేసుకుంటాయని, వైకాపా నుండి పెద్దఎత్తున వలసలుంటాయని, వైసిపికి ఇక్కడ బలమైన ఎదురుదెబ్బ తగులుతుందని వూహించారు. అయితే ఇక్కడ అలాంటి అనూహ్య పరిణామాలేవీ సంభవించలేదు. రామనారాయణరెడ్డి తెలుగుదేశంలో చేరాడని చెప్పి అంతకు ముందు ఆయనతో వున్నోళ్లెవరూ ఎగేసుకు పోలేదు. వీళ్లంతా ఆచితూచి వ్యవహరిస్తూ స్థబ్దుగా వున్నారు.

ఆత్మకూరులో ఆనం రామనారాయణ రెడ్డికి ఏమంత అనుకూల వాతావరణం కూడా లేదు. పార్టీలోనే అసమ్మతి వుంది. గూటూరు కన్నబాబు ప్రత్యేకవర్గాన్ని మెయింటేన్ చేస్తున్నాడు. రేపు ఆనంకు అతను సహకరిస్తాడన్న ఆశలు కూడా లేవు. ఆనం కాంగ్రెస్‌లో మంత్రిగా వున్న సమయంలో ఆయన వర్గం ఇక్కడ బాగానే బలంగా వుండింది. ఆఖరకు మేకపాటి సొంత మండలమైన మర్రిపాడు మండలంలో కూడా ఆనంకు బలమైన అనుచరులుండినారు. మేకపాటి సొంత పంచాయితీ బ్రాహ్మణపల్లిలో ఆనం అనుచరులు సర్పంచ్‌గా గెలిచారు. కాని, ఆనం రామనారాయణరెడ్డి 2014 ఎన్నికల్లో గట్టిగా పోరాడలేకపోవడంతో ఈ అనుచరగణమంతా కూడా చెల్లాచెదురైంది. సొంత మండలమైన మర్రిపాడుపై మేకపాటి వాళ్ళు మునుపటి పట్టును సాధించుకోగలిగారు. కాని కాంగ్రెస్‌లో నుండి తెలుగుదేశంలో చేరిన ఆనం మాత్రం గతంలో తన వెన్నంటి నడిచిన అనుచరులను తిరిగి తెచ్చుకోలేకపోతున్నాడు. దీనికి కారణం తెలుగుదేశం పార్టీలో వాళ్ళు ఇమడలేకపోవడమే! వాళ్ళంతా కాంగ్రెస్‌లో ఉండగలిగారు, తర్వాత వైయస్సార్ కాంగ్రెస్‌లోకి పోగలిగారు. కాని, టిడిపి అంటే వీళ్లకు సరిపడడం లేదు. అందుకే ఆనం వెంట అనుచరులు పెద్దగా తెలుగు దేశంలో చేరలేదు. దీనికితోడు ఆత్మకూరులో 'రెడ్డి' సామాజిక వర్గీయుల ఓట్లు 40వేల దాకా వున్నాయి. ఇది ఖచ్చితంగా వైకాపాకు సానుకూల అంశమే!

ఆత్మకూరులో తెలుగుదేశంకు అంత అనుకూలమైన వాతావరణమేదీ లేదు. ఆనం ఇక్కడ పాత బలాన్ని తెచ్చుకోవాలంటే బాగానే కసరత్తు చేయాల్సి వుంటుంది.

## ప్రతిపక్షంలో వున్నా...

# పనుల్లో రాజీ లేదు




తాను ప్రతిపక్ష ఎమ్మెల్యేనైనా అభివృద్ధి పనుల విషయంలో ఎక్కడా రాజీపడడం లేదని, ప్రజల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూనే ఉన్నానని నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. జూన్ 25వ తేదీన ఆయన నెల్లూరులోని విక్రమ్‌నగర్ పార్క్ అభివృద్ధి కమిటి సమావేశాన్ని నిర్వహించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఎన్నో ఇబ్బందులను, అడ్డంకులను ఎదుర్కొంటూ నియోజకవర్గ పరిధిలో పార్కులు, శ్మశానవాడికలు, వాటర్‌ప్లాంట్లు, వయోవృద్ధుల విశ్రాంతి మందిరాల అభివృద్ధి కోసం అవిశ్రాంత పోరాటం చేస్తున్నానన్నారు. విక్రమ్‌నగర్ వాసులకు ఇచ్చిన మాట ప్రకారం ఏపిఐఐసి సహకారంతో 15లక్షల వ్యయంతో మూడునెలల్లోనే పార్కును నిర్మించి ఇచ్చానని దీనిని నిర్వహించి పరిరక్షించుకోవాల్సిన బాధ్యత స్థానికులమీదే వుందన్నారు.

# మన సతీష్‌రెడ్డికి మరో పదవి



నెల్లూరీయులు మనవాడుగా చెప్పుకుని గర్వించదగ్గ శాస్త్రవేత్త, ఆత్మకూరు మండలం మహిమలూరు వాసి, భారత రక్షణ మంత్రి శాస్త్రీయ సలహాదారు గంగ్ర సతీష్‌రెడ్డిని మరో అత్యున్నత బాధ్యత వరించింది.

ఆయనను మూడేళ్లపాటు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటిఎస్)కు కౌన్సిల్ మెంబర్‌గా నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. దేశానికి శాస్త్ర సాంకేతిక రంగాలలో ఆయన అందిస్తున్న సేవలను దృష్టిలో పెట్టుకుని ఈ పదవికి ఎంపిక చేశారు.

ఐఐటి కౌన్సిల్ సభ్యులుగా సతీష్‌రెడ్డిని నియమించడం పట్ల కేంద్ర పర్యావరణ, కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు వై.వి.రామిరెడ్డి 'లాయర్'కు పంపిన ప్రకటనలో తన హర్షం వ్యక్తం చేశారు.




# నెల్లూరు కబుర్లు

## జూలై2న వైకాపా ప్లీనరీ

వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్లీనరీని జూలై 2వ తేదీ నెల్లూరులోని అనిల్ గార్డెన్స్‌లో నిర్వహించనున్నారు. జూన్ 29వ తేదీన నిర్వహించాల్సిన ప్లీనరీని అనివార్య కారణాల వల్ల జూలై 2వ తేదీకి వాయిదా వేశారు.

## సమన్వయంతో పనిచేద్దాం... సమస్యలు పరిష్కరిద్దాం!



జిల్లా ఎస్పీగా 26వ తేదీ బాధ్యతలు తీసుకున్న పి.హెచ్.డి.రామకృష్ణ ఆ తర్వాత కలెక్టర్‌బంగ్లాకు వెళ్ళి జిల్లా కలెక్టర్ రేవు ముత్యాలరాజును కలుసుకున్నారు. జిల్లాలో పరిస్థితులు, ప్రధాన సమస్యలపై ఇరువురూ కొద్దిసేపు చర్చించుకున్నారు.

## 'నీట్'లో విశ్వసాయి విజయకేతనం



నీట్-2017 ఫలితాల్లో నెల్లూరు విశ్వసాయి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని కళాశాల ఛైర్మెన్ సత్యనారాయణ తెలిపారు. స్థానిక బివి నగర్‌లో వున్న ఆ కళాశాలలో ఈ నెల 23న నీట్ ఫలితాల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది నీట్ ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన 120 మంది విద్యార్థులు మెడికల్ సీట్లు సాధిస్తారన్నారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. రోహన్‌రెడ్డి 99.46 శాతం, హన్సిత 99.21 శాతం, మాన ఆత్రేయ 99.17, వైష్ణవి 99.14, వేదవ్యాస్ 99.12, యశ్విత 99.1, సంయుక్తారెడ్డి 99.1, యువరాజ్ భార్గవ్‌గౌడ్ 98.98, హర్షిత 98.77, మునిరాజా 98.77 శాతం వంతన మార్కులు సాధించారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ఛైర్మెన్ కృష్ణమోహన్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## 'రేస్' ఎక్స్‌టర్నల్ ఎక్స్‌ప్లోర్



చదువును నాలుగు గోడల మధ్యనే పరిమితం చేయకూడదన్న ఉద్దేశ్యంతో నెల్లూరు, సరస్వతీనగర్‌లోని డాక్టర్ కిషోర్స్ రేస్ స్కూల్ వారు తమ విద్యార్థులను జూన్ 23వ తేదీన మైదానాలకు, ఉద్యానవనాలకు తీసుకెళ్లారు. ప్రకృతిలోని వ్యత్యాసాలను పిల్లలకు ప్రత్యక్షంగా వివరించారు. ఈ సంవత్సరం సిలబస్‌లో ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన 'వెల్నస్‌సైన్స్'లో ఎన్విరాన్‌మెంట్, లివింగ్‌థింగ్స్, వెదర్ అను పాఠ్యాంశాలలో 'ఎక్స్‌టర్నల్ ఎక్స్‌ప్లోర్' అనే విద్యా విధానాన్ని పిల్లలకు ప్రత్యేకంగా బోధించేందుకు ప్రిన్సిపాల్ జాస్మిన్, క్లాస్ టీచర్ ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఇరుకు సందులు... మురికి పందులు... నెల్లూరుకు ఇవే ల్యాండ్‌మార్క్. నెల్లూరురోడ్ల మీద జనం కంటే పందుల మందలు ఎక్కువగా తిరుగుతున్నాయి. ట్రాఫిక్ రద్దీ వుండే రోడ్ల మీద, వీధుల్లో సైతం పందులు బ్యాచ్‌లు బ్యాచ్‌లుగా తయారయ్యాయి. పందులు మేపేవాళ్లు జనావాసాల మధ్య నుండి కదలకుండా, వాటిని ఇళ్లమీదకు వదిలేస్తున్నారు. పందులతో ఆయా కాలనీలలో జనానికి పెద్ద చీకాకు అయ్యింది.



## పందులను పట్టుకోరా? పట్టించుకోరా?

మే22వ తేదీన తన ఛాంబర్‌లో కార్పొరేషన్ శానిటరీ అధికారులతో సమావేశం నిర్వహించిన కమిషనర్ ఢిల్లీరావు 45రోజుల్లోపు నగరంలో పంది అనేది కనిపించకుండా ఏరివేయాలని, ఆలోపు పని పూర్తికాకుంటే తానే స్వయంగా రంగంలోకి దిగుతానని హెచ్చరించాడు కూడా! అయితే ఆరోజు నుండి ఈరోజు వరకు నగరంలో పందులు ఏరివేతకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. నగరంలో ఒక్క పందిని పట్టిన దాఖలాలు లేవు. కమిషనర్ పెట్టిన 45రోజుల గడువేమో దగ్గరకొచ్చింది. ఆయన వార్నింగ్ రోజు కంటే ఈరోజు రోడ్ల మీద ఇంకా ఎక్కువ పందులు తిరుగుతున్నాయి. మరి గడువు దాటిన తర్వాత 'బాహుబలి' సినిమాలో దేవసేన(అనుష్క), కుమారవర్మ(సుబ్బరాజు)ల మాదిరిగా కమిషనరే స్వయంగా పందుల వేటకు బయల్దేరుతాడేమో చూడాలి! ఆయన ఆ పని చేయకముందే కార్పొరేషన్ సిబ్బందే ఆ పని చేస్తే బాగుంటుంది.

## చుక్కలు చూపిస్తున్న రేట్లు



మార్కెట్‌లో కూరగాయల ధరలు ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి. ఓ పక్క చికెన్ డబుల్ సెంచరీ దాటి దిగి రానంటోంది. శాఖాహారంతో సరిపెట్టకుందామనుకునే వాళ్ళకు ఇప్పుడు కూరగాయల రేట్లు మింగుడుపడడం లేదు. మార్కెట్‌లో కిలో టమోటా 40రూపాయలు పలుకుతోంది. పచ్చిమిర్చి 60రూపాయలు, బీన్స్ 60రూపాయలు, క్యారెట్ 60రూపాయలు, పందిరిచిక్కుళ్లు 60రూపాయలు, బీరకాయ 40రూపాయలు, కాలీఫ్లవర్ 40రూపాయలు... ఇలా ఏ కాయగూర చూసినా రేటు అదిరిపోతోంది. ఆఖరకు మొన్నటి దాకా 5రూపాయలు అమ్మిన కొత్తిమీర కట్ట కూడా పాతిక రూపాయలైంది. సామాన్యుడు కొని తినేటట్లుగా కూరగాయల ధరలు లేకుండాపోయాయి.

## 4న స్టాండింగ్ కమిటి సమావేశం

నెల్లూరు జడ్పీ స్టాండింగ్ కమిటి సమావేశాలను జూలై 4న నిర్వహిస్తున్నట్లు జడ్పీ ఇన్‌ఛార్జ్ సిఇఓ డి.వసుమతి జూన్ 24వతేదీ తెలిపారు. నెల్లూరు పొదలకూరు రోడ్డులోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఛైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే సమావేశంలో గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ, విద్య, వైద్య, స్త్రీ సంక్షేమ, రక్షణ, సాంఘిక సంక్షేమ, ప్రణాళిక తదితర అంశాలపై చర్చలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, స్టాండింగ్ కమిటి సభ్యులు పాల్గొనాలని కోరారు.

## అలరిస్తున్న 'అమ్మ ఫర్నీచర్' ఎగ్జిబిషన్



నెల్లూరు మినీబైపాస్ రోడ్డు జిపిఆర్ కళ్యాణ మండపంలో అమ్మ ఫర్నిచర్ వారి ఇంటర్నేషనల్ ఫర్నీచర్ ఎక్స్‌పో-2017ను నిర్వాహకుడు గడ్డం సుధాకర్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎగ్జిబిషన్ జూలై రెండవ తేదీ వరకు జరుగనుందని, చైనా, తైవాన్, బెల్జియం, మలేసియా, ఇండోనేషియా దేశాల నుంచి అధునాతన గృహోపకరణాలను తెప్పించామన్నారు. ఇండియన్ టేకువుడ్ ఫర్నీచర్ కూడా అందుబాటులో ఉందని, ప్రతి కొనుగోలుపై 35శాతం డిస్కౌంట్ వుందని తెలిపారు. సంస్థ ఎండిలు సుమన్‌రెడ్డి, సుజన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో డబుల్‌కాట్ మంచాలు, ఆఫీస్ ఫర్నీచర్, డైనింగ్ టేబుల్, సోఫాసెట్స్, పిల్లల ఫర్నీచర్స్‌లు ఉన్నాయన్నారు. రూ.10వేలు పైన కొనుగోలు చేసిన వారికి గిఫ్ట్ కూపన్‌ను ఇవ్వనున్నామని, చివర్లో లక్కీడిప్ ద్వారా విజేతను ఎంపిక చేసి టివిఎస్ జ్యూపిటర్ బైక్‌ను అందజేస్తామన్నారు. జిఎస్టీ రాకముందే నెల్లూరుజిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## ఆసక్తి కలిగిస్తున్న బులియన్ మర్చెంట్స్ ఎన్నికలు

నెల్లూరులో ప్రతి మూడేళ్లకోసారి 'ది ఆర్యవైశ్య బులియన్ మర్చంట్స్ అండ్ పాన్‌బ్రోకర్స్ అసోసియేషన్'కు ఎన్నికలు జరుగుతాయి. ఈ ఎన్నికల్లో ఓటుండేది 423మందికే అయినా ఈ అసోసియేషన్‌కు పోటీ మాత్రం అసెంబ్లీ ఎన్నికలను తలపిస్తుంటుంది. ఆ రేంజ్‌లో హంగామా వుంటుంది. ఈ అసోసియేషన్‌కు జూలై 9వ తేదీ ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. అదేరోజు 4గంటల తర్వాత ఓట్లను లెక్కపెట్టి విజేతలను ప్రకటిస్తారు. ఈ అసోసియేషన్‌కు మొత్తం 29మంది సభ్యులను ఎన్నుకుంటారు. మెజార్టీ సభ్యులున్న వాళ్లు అధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారులతో పాటు ఇద్దరు ఉపాధ్యక్షులను, ఇద్దరు సంయుక్త కార్యదర్శులను ఎన్నుకుంటారు. ఈ ఎన్నికలకు సంబంధించి నామినేషన్లు కూడా పూర్తయ్యాయి. అసోసియేషన్ మాజీఅధ్యక్షుడైన దర్శి సురేష్‌బాబు, అమరా మోహన్‌రావుల ప్యానెళ్లు ఈ ఎన్నికల్లో హోరాహోరీగా తలపడుతున్నాయి.

## వాకర్స్‌కు అవగాహన సదస్సు

అంతర్జాతీయ బొల్లి(వెటిలిగో) దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లూరు విఆర్ ఉన్నత పాఠశాల మైదానంలో ఆదివారం వాకర్స్‌కు అవగాహన సదస్సును నిర్వహించారు. విఆర్సీ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పందిళ్లపల్లి పట్టాభిరామిరెడ్డి సూచనల మేరకు జిల్లా చర్మవ్యాధుల సంఘం, వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రముఖ చర్మవ్యాధి నిపుణులు భాస్కర్‌రావు, పెంచలరెడ్డి, నాగార్జునలు బొల్లి వ్యాధి తీరుతెన్నులను వివరించారు. వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాదాత... విజయోస్తు!

## విపిఆర్ విద్య, వైద్య సేవలకు చాగంటి అభినందన ఆశీస్సులు




ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచకులు, బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు, ఆయన సతీమణి శ్రీమతి సుబ్రహ్మణ్యేశ్వరిలు జూన్ 24వ తేదీన నెల్లూరురూరల్ కనుపర్తిపాడులోని విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుపుతున్న విపిఆర్ విద్య, వైద్య సంస్థలను సందర్శించారు. అక్కడ విద్యాబోధనా పద్ధతులను పరిశీలించిన ఆయన నిష్కళంక మనసుతో పేదలకు చదువు, వైద్యం అందిస్తున్న విపిఆర్ ఫౌండేషన్ అధినేత వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని అభినందించారు. విపిఆర్ విద్యలో చదువుకుంటున్న విద్యార్థులకు గురువు చాగంటి నాలుగు మంచి మాటలు చెప్పారు. క్రమశిక్షణ, నైతిక విలువలు ప్రతివ్యక్తికి ఆభరణాలని, ప్రతి మనిషి పురోభివృద్ధిలో అవి పునాదులుగా ఉపయోగపడతాయని బోధించారు. అనంతరం విపిఆర్ ఫౌండేషన్ మరియు సింహపురి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించిన చాగంటి కోటేశ్వరరావు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, శ్రీమతి ప్రశాంతిల సేవానిరతిని ప్రశంసించారు. ఈ వైద్యశిబిరంలో వైద్యులు దాదాపు 300మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులందజేశారు.

### మహనీయులే మనకు స్ఫూర్తి...

విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'వ్యక్తిత్వ వికాసం' అనే అంశంపై చాగంటి కోటేశ్వరరావు ఉపన్యసించారు. నేడు యువత ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఆయన ప్రస్తావిస్తూ, నేటి యువత పాఠ్యపుస్తకాలతో పాటు మహనీయుల జీవిత చరిత్రలు చదవాలని, స్వామి వివేకానంద, అబ్దుల్ కలాం, సర్వేపల్లి రాధాకృష్ణ, నెల్సన్ మండేలా వంటి మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ ఆధునిక సమాజంలో వికృత పోకడలు వెర్రితలలు వేస్తున్నాయని, తల్లిదండ్రులు, గురువులు శ్రద్ధ తీసుకుని యువతను సన్మార్గంలో నడిపించాలని కోరారు. పిల్లలకు చిన్నతనం నుండే మానవతా ధర్మం, నైతిక విలువలు నేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో విపిఆర్ ఫౌండేషన్ అధినేతలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, శ్రీమతి ప్రశాంతి, రత్నం విద్యాసంస్థల అధినేత కె.వి.రత్నం, మాదరన్ స్కూల్ కరస్పాండెంట్ వాకాటి విజయకుమార్‌రెడ్డి, కృష్ణ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, సింహపురి ఆసుపత్రి అధినేత కె.రవీంద్రరెడ్డి, విపిఆర్ ఫౌండేషన్ సిఇఓ ఆచార్య వి.నారాయణరెడ్డి, డాక్టర్ శశిధర్ రెడ్డి, శ్రీలక్ష్మి, ఎం.సి.ఎస్.రెడ్డి, వి.టి. శ్రీనివాసులు, సింహపురి ఆసుపత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ సత్యానంద్, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







## బాధ్యతగా పని చేస్తా...

# పోలీస్‌కు గౌరవం తెస్తా!

నెల్లూరుజిల్లా నూతన ఎస్పీగా పిహెచ్‌డి రామకృష్ణ జూన్ 26వ తేదీ మధ్యాహ్నం 2.45గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆరోజు ఉదయం కుటుంబసభ్యులతో కలిసి తిరుమలకు వెళ్ళి శ్రీవారిని దర్శించుకున్న అనంతరం నెల్లూరుకు చేరుకున్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లోని పోలీస్ అతిథిగృహానికి చేరుకున్న ఆయనకు జిల్లా పోలీస్ అధికారులు స్వాగతం పలికారు. నెల్లూరుజిల్లా 41వ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రశాంతతకు మారుపేరైన నెల్లూరు జిల్లాలో పనిచేసే అవకాశం వచ్చినందుకు ఆయన సంతోషం వెలిబుచ్చారు. నెల్లూరుజిల్లాను పూర్తిగా చదువుతా! ఈ జిల్లాకు ఎంతో మంచి పేరుంది. ఇక్కడ సమస్యలు తెలుసుకుంటా! శాంతిభద్రతలకు కృషి చేస్తా! పోలీసుశాఖను ప్రక్షాళన చేస్తా! అవినీతిని రూపుమాపేందుకు కంకణబద్ధుడనై పనిచేస్తాను, ఎర్రచందనం, మైనింగ్ మాఫియాపై ఉక్కుపాదం మోపుతాం, నెల్లూరు నగరంలో ట్రాఫిక్ పెద్దసమస్య అని తెలిసింది. దానిని దారిలో పెట్టేందుకు అందరి సలహాలతో చర్యలు చేపడతాం. ముఖ్యంగా పోలీసు పనితీరు మెరుగుపరిచే లక్ష్యంతో పనిచేస్తాను. బాధితులకు పోలీస్‌స్టేషన్‌లో ఉత్తమసేవలు అందించేలా కృషి చేస్తాను. పోలీసు అంటే మా ఆప్తుడు, మా హితుడు అని ప్రజలు భావించేలా పోలీసు గౌరవాన్ని పెంచడమే తన కర్తవ్యమని కొత్త ఎస్పీ రామకృష్ణ చెప్పుకొచ్చారు.

ఎస్పీ రామకృష్ణ చెప్పినట్లు నెల్లూరుజిల్లాలో పనిచేసే అవకాశం రావడం ఏ అధికారికైనా అదృష్టమే! ఇక్కడ యాక్షన్ లీడర్‌లు తప్పితే ఫ్యాక్షన్ లీడర్‌లు లేరు. జిల్లాలో ఒకరిద్దరు నాయకులతో తప్పితే అధికారులకు ఇంకెవరితోనూ సమస్య వుండదు. మావోయిజం, టెర్రరిజం ఆనవాళ్లుండవు. ఇసుక, ఎర్రచందనం అక్రమ రవాణా వంటివాటి మీద దృష్టిపెట్టాల్సి వుంటుంది. అన్ని జిల్లాలలో ఉన్నట్లే ఇక్కడా లైంగిక నేరాలున్నాయి. ముఖ్యంగా దృష్టి పెట్టాల్సింది చైన్‌స్నాచింగ్‌ల మీద! ఇటీవల కాలంలో కాలేజీ కుర్రాళ్లే తమ జల్సాల కోసం చైన్‌స్నాచింగ్‌లకు, బైక్‌ల దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఇక నెల్లూరులో ట్రాఫిక్ అనే సర్కస్ గురించి ఎస్పీకి ఈ పాటికే తెలిసుంటుంది. ఈ ట్రాఫిక్ సమస్య భారీ జరిమానాలు విధించడం ద్వారానో, స్థంభాలకు తగిలించిన సి.సి కెమెరాలతో పర్యవేక్షించడం ద్వారానో పూర్తిగా పరిష్కారం కాదు. రాంగ్‌రూటులో వెళ్లినా, అడ్డదిడ్డంగా వాహనాలను నడిపినా ఆ బండి ఇక నాది కాదు అనే పోలీస్ భయం వాహనదారుల్లో రావాలి. అడ్డదిడ్డంగా వాహనాలు నడపాలంటే భయపడేలా పోలీస్ చర్యలుండాలి. సి.సి కెమెరాలు నేరం జరిగిన తర్వాత నిందితులను పట్టివ్వగలదేమోగాని, నేరం జరగకుండా ఆపలేవు. జిల్లాలో నేర నియంత్రణకు ప్రధాన పరిష్కారం ఎనీటైం ఎనీ సెంటర్‌లో పోలీసులు ఉన్నారనే ఒక భయాన్ని నిందితులలో, భద్రతను ప్రజలలో కలిగించడమే!

ఈ జిల్లా ఏంటన్నది తెలుసుకోవడానికి కొత్తఎస్పీకి ఎన్నోరోజులు పట్టదు. సినిమా పోలీస్‌లాగా కాకుండా ప్రజాపోలీస్‌గా పనిచేసి ప్రజల ఆఫీసర్‌గా గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షిస్తూ... కొత్త ఎస్పీ రామకృష్ణకు అభినందనలు తెలుపుతోంది 'లాయర్'.

# మైనార్టీల అభ్యున్నతికి కంకణం



రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కట్టుబడి వుందని తదనుగుణంగా మైనార్టీ వర్గ సంక్షేమానికి 1962 కోట్ల రూపాయలు వెచ్చించడం జరిగిందని రాష్ట్ర పురపాలక శాఖామంత్రి పొంగూరు నారాయణ అన్నారు. జూన్ 25వ తేదీ నెల్లూరు పోలీస్ ఆఫీసు సెంటర్‌లోని బిఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో ముస్లిం పెద్దలతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ రెసిడెన్షియల్ స్కూళ్లను 6 నుండి 20కి పెంచడం జరిగిందని, 12కోట్ల రూపాయల వ్యయంతో కడపలో హజ్‌హౌస్ ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ సంవత్సరం మసీదుల అభివృద్ధికై 5కోట్ల రూపాయలు కేటాయించారని, 73షాదీ ఖానాలు ఏర్పాటుకు 12కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, దుల్హన్ స్కీముకై ఈ సంవత్సరానికి 100కోట్ల రూపాయలు కేటాయించినట్లు ఆయన తెలిపారు. వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. బాలికల రెసిడెన్షియల్ కాలేజీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని 138 మసీదుల అభివృద్ధికై 50లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. నగర మేయర్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికలోటులో వున్నప్పటికీ మైనార్టీ సంక్షేమం కోసం ఈ సంవత్సరానికి 840కోట్ల రూపాయలు మంజూరు చేయడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ కిలారి వెంకటస్వామి నాయుడు, నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, డైరెక్టర్ ఖాజావలి, పొలదైరి ఛైర్మెన్, ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షులు మొహిసుద్దీన్, దర్గా మతపెద్ద అబూబకర్ తదితరులు పాల్గొన్నారు.





శ్రద్ధాంజలి

శ్రీమతి నూతలపాటి బాలమ్మ గారు
(W/o. రమణయ్యనాయుడు)
తే.22.06.2017ది గురువారం నాడు పరమపదించినారు.
వారి పవిత్ర ఆత్మశాంతికై ప్రార్థిస్తూ...

కుమార్తె - అల్లుడు
నలుబోలు పద్మావతి - నలుబోలు బలరామయ్యనాయుడు
నెల్లూరు.
మరియు కుటుంబసభ్యులు

ఉత్తరక్రియలు : తే.06.07.2017ది గురువారం సంగం గ్రామంలోని సాయిబాబా గుడి వద్ద గల వారి స్వగృహమునందు జరుగును. బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

# వినయంతోనే పరమేశ్వరుని అనుగ్రహం

- చాగంటి ప్రవచనాలకు అపూర్వ స్పందన
- అయిదు రోజులు టౌన్ హాల్లో కిక్కిరిసిన భక్తులు




నెల్లూరులోని భరద్వాజ రుద్రాభిషేక సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ ప్రవచన చక్రవర్తి, బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు శివానందలహరి అనే అంశంపై నెల్లూరు టౌన్ హాలులో అయిదు రోజుల పాటు ప్రసంగించిన ప్రవచనాలకు అపూర్వ స్పందన లభించింది. ఈనెల 23 న ఆయన ప్రవచిస్తూ వినయంతోనే పరమేశ్వరుని అనుగ్రహానికి పాత్రులం కాగలమన్నారు. మనిషిగా పుట్టిన వారి చరమ ప్రయోజనం భగవంతుడిలో ఐక్యం చెందడమే కావాలన్నారు. అహంకారంతో పరమేశ్వరుని ఆగ్రహానికి గురైన గంగాదేవి, మన్మథుడు, యముడి దుష్టాంతాలను గురించి వివరించారు. 24వతేది చాగంటి ప్రవచిస్తూ సకలదృష్టికి లయకారుడైన పరమశివుడ్ని మనసా వాచా ప్రార్ధించడం ద్వారా ఎలాంటి ఆపదలు దరిచేరవని. శంకరుడ్ని సేవించడం ద్వారా సకల శుభాలు ఒనగూరుతాయన్నారు. 25 వ తేది తన ప్రసంగంలో మాయా ప్రపంచంలోపరబ్రహ్మం ఒక్కటే శాశ్వతమని చాగంటి వివరించారు. శంకరాచార్యులు శివానందలహరితో జగద్గురువు కాగలిగారన్నారు. 26వతేది చాగంటి ప్రవచిస్తూ అజ్ఞానమనే చీకటిని పారద్రోలి, జ్ఞానాన్ని ప్రసాదించేది మహేశ్వరుడేనన్నారు. సుహాసినీ వైభవంపై ఉపన్యసిస్తూ పరమేశ్వరుని భక్తితో వేడుకోవడం ద్వారా సకల శుభాలు, సౌభాగ్యాలు కలుగుతాయన్నారు. అనంతరం పార్వతీ పరమేశ్వరులకు వైభవంగా ఊంజల్ సేవ నిర్వహించారు. చెన్నైకి చెందిన సంగీత విద్వాంసురాలు గాయత్రీ శంకరన్ ఆధ్వర్యంలో వీణా వాయిద్య కచ్చేరి వీనులవిందుగా సాగింది. అనంతరం మహిళలకు సౌభాగ్య తాంబూలాలను అందజేశారు. చివరి రోజైన 27వ తేది చాగంటి ప్రవచిస్తూ సమస్త ప్రకృతికి జలం, అగ్ని, సూర్యచంద్రులను ప్రసాదింప జేసి సకల మానవాళి మనుగడకు సర్వేశ్వరుడు జగద్రక్షకుడయ్యారన్నారు. శివానుగ్రహంతోనే సకల జీవరాశి సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో జీవనం సాగిస్తుందన్నారు. భక్తితో శంకరుడ్ని ఆరాధిస్తే వరాలు ప్రసాదిస్తారని తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# వస్త్రంపై జిఎస్‌టి అస్త్రమా?




వస్త్ర వ్యాపారులపై విధించిన 5శాతం జిఎస్‌టి టాక్స్‌ను ఎత్తేయాలని నెల్లూరు నగర ఎమ్మెల్యే పి.అనిల్‌కుమార్‌యాదవ్ డిమాండ్ చేశారు. వస్త్రాలపై జిఎస్‌టి విధించినందుకు నిరసనగా ఆల్ ఇండియా టెక్స్‌టైల్ ఫెడరేషన్ పిలుపు మేరకు 27వ తేదీ ది నెల్లూరు క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ వారు నెల్లూరులోని గాంధీబొమ్మ వద్ద నిర్వహించిన నిరసన ధర్నాకు ఎమ్మెల్యే మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత వస్త్ర వ్యాపారుల మీద పన్నులు విధించిన దాఖలాలు లేవని, ఇప్పుడు జిఎస్‌టిని తీసుకొచ్చి అందులో వస్త్ర వ్యాపారాన్ని కూడా కలపడం బాధాకరమన్నారు. ఈ రంగాన్ని జిఎస్‌టిలోకి తీసుకురావడం వల్ల ఎక్కువ సంఖ్యలో ఉపాధి అవకాశాలు కోల్పోతామనే ఆందోళన ఈ రంగంలో వున్న వారిలో నెలకొని వుందన్నారు. వైకాపా అధ్యక్షులు వై.యస్.జగన్మోహన్‌రెడ్డి జిఎస్‌టి నుండి చేనేత రంగాన్ని మినహాయించాలని కోరివున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముక్కాల ద్వారకానాథ్, దార్ల వెంకటేశ్వర్లు, వేలూరు మహేష్, మున్వర్, తారిఖ్, కిషోర్ పాల్గొన్నారు.

# డికెడబ్ల్యూ కళాశాలలో కొత్త కోర్సులు

నెల్లూరు డికెడబ్ల్యూ కళాశాలలో 2017-18 విద్యాసంవత్సరానికి కొత్తగా మూడు కోర్సులు ప్రవేశపెట్టినట్లు ప్రిన్సిపల్ మస్తానయ్య తెలిపారు. జూన్24వ తేదీ కళాశాలలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఎస్సీలో 1) మాథ్స్, ఫిజిక్స్, రెన్యూవబుల్ ఎనర్జీ మేనేజ్‌మెంట్, 2) మాథ్స్, ఫిజిక్స్, ఇండస్ట్రియల్ కెమిస్ట్రీ, 3) ఆక్వాకల్చర్, జువాలజి, కెమిస్ట్రీ కోర్సులు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ కోర్సులో చదివే విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ ఉంటుందన్నారు. డికెడబ్ల్యూ కళాశాలకు డిస్ట్రిక్ట్ రిసోర్స్ సెంటర్‌గా గుర్తింపు లభించిందని, డికెడబ్ల్యూకు నాక్ ఏ గ్రేడ్ వచ్చిందన్నారు. గత ఏడాది కళాశాలకు కాలేజ్ విత్ పొటెన్షియల్ ఫర్ ఎక్స్‌లెన్స్ కింద రూ. 1.5కోట్లు నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ సమావేశంలో పిఆర్వో జోజి పాల్గొన్నారు.

## నెల్‌క్యాస్ట్, రోటరీ వెస్ట్ ఆధ్వర్యంలో

# ఉచిత వైద్య, రక్తదాన శిబిరం

గూడూరు నెల్‌క్యాస్ట్ లిమిటెడ్ మరియు రోటరీ వెస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలు జూన్ 24వ తేదీ నెల్‌క్యాస్ట్ ప్రాంగణంలో జరిగాయి. ఈ క్యాంపులో బొల్లినేని కిమ్స్ హాస్పిటల్ వైద్యుల ద్వారా నెల్‌క్యాస్ట్ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్‌క్యాస్ట్ మేనేజ్‌మెంట్ తరఫున జనరల్ మేనేజర్(ఆపరేషన్స్) ఎన్.ఎస్.రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరిగే స్వచ్ఛంధ రక్తదానం, వైద్య పరీక్షలు కార్మికులకు నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు. గూడూరు రోటరీ క్లబ్ వెస్ట్ సభ్యులకు, డాక్టర్ల బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ వెస్ట్ క్లబ్ అధ్యక్షులు శేగు శ్రీనివాసులు, నెల్‌క్యాస్ట్ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డి.రవీంద్రనాథ్‌రెడ్డి, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, శ్రీకంటి రామ్మోహన్‌రావు, పిఎంరావు, నాశిన నాగులు, శ్రీకాంత్‌రెడ్డి, ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, కిమ్స్ పిఆర్‌ఓ నవీన్ జయకుమార్, నెల్‌క్యాస్ట్ పిఆర్‌ఓ ఆనిమెళ్ళ శివకుమార్, డిజిఎం హెచ్ఆర్ టి.మురళీ కృష్ణ పాల్గొన్నారు.



## ఎన్‌బికెఆర్‌లో

# 91శాతం సీట్లు భర్తీ

నెల్లూరుజిల్లా కోట మండలం విద్యానగర్ ఎన్‌బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం బిటెక్ కోర్సులో 91శాతం సీట్లు భర్తీ అయినట్లు కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. ఇటీవల కళాశాలలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ కళాశాలలో ఉన్న విద్యా ప్రమాణాలు, మెరుగైన వసతులపై తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ విద్యాసంవత్సరంలో అదనంగా సీట్లు పెరిగినప్పటికీ 91శాతం భర్తీ కావడం తమ కళాశాల ఘనతగా పేర్కొన్నారు. మొదటి సంవత్సరం తరగతులు జూలై 3 నుంచి ప్రారంభిస్తామన్నారు.

## రామాలయంలో

# పంచలోహాల విగ్రహాలు



గూడూరు జానకిరాంపేట శ్రీ రామాలయంలో ఇటీవల సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి పంచలోహ విగ్రహాలు ప్రతిష్ఠాపన జరిగింది. దేశిరెడ్డి హనుమంత రెడ్డి, యశోదమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు దేశిరెడ్డి పద్మనాభరెడ్డి - భారతమ్మ, దేశిరెడ్డి రాఘవరెడ్డి -పద్మావతమ్మలు ఉభయదాతలుగా వ్యవహరించి ఈ కార్యక్రమం పూర్తి చేశారు. తిరుమల నుంచి ఆచారులను తీసుకొని వచ్చి పూజలు చేసి తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# గూడూరు డివిజన్ వార్తలు

# రామారావుకు బ్రాహ్మణుల సంతాపం



సీనియర్ న్యాయవాది వై.రామారావుకు నివాళులర్పిస్తున్న బ్రాహ్మణ సేవాసంఘం

గూడూరు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య తరఫున జూన్ 24వ తేదీ ఉదయం మాలవ్యానగర్, కాస్మోపాలిటిన్ ఫంక్షన్ హాల్‌లో యరగుడిపాటి రామారావు సంతాపసభను ఏర్పాటు చేశారు. ఈ సభలో ఆ సంఘ గౌరవాధ్యక్షులు శ్రీకంటి నాగరాజురావు, చీఫ్ అడ్వైజర్ శ్రీకంటి రామ్మోహన్‌రావు మాట్లాడుతూ పేదబ్రాహ్మణుల అభ్యున్నతిని కాంక్షిస్తూ 1982లో గూడూరులో బ్రాహ్మణ సేవాసంఘం స్థాపించి రామారావు ఎంతోమందికి మార్గదర్శకులుగా నిలబడి చేయూతనందించారని, 65సంవత్సరాలు న్యాయవాదిగా ఉంటూ ఎల్లప్పుడూ పేద బ్రాహ్మణులకు సహాయసహకారాలు అందించారని ఆయన సేవలను కొనియాడారు. నీతి నియమాలకు, క్రమశిక్షణతో నిబద్ధత కల వ్యక్తిగా ఆయనను ప్రశంసించారు. ముందుగా ఆయన పటానికి పూలమాల వేసి నివాళులర్పించి, రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ ఉపాధ్యక్షులు ఆనిమెళ్ళ శివకుమార్, నాథబ్రహ్మం, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎస్.నరసింహారావు, కడివేటి రామమూర్తి, వై.చిట్టిబాబు, డి.బి.శ్రీనివాసరావు, టి.వి.ఎల్.ప్రసాద్‌రావు, వై.పవన్‌కుమార్, శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

# వైజేపీ నూతన కార్యవర్గం

గూడూరు వైజేపీ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం గూడూరు పట్టణంలోని డిఆర్‌డబ్ల్యూ కళాశాలలో ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షుడిగా కె.బాబురావు, కార్యదర్శిగా మురళీరాజు, కోశాధికారిగా రామానాయుడు, సభ్యులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు డాక్టర్ సి.ఆర్.రెడ్డి, వైజేపీ క్లబ్ ప్రతినిధులు చిన్నపరెడ్డి, రమణయ్య, అమృతవల్లి, వాసు తదితరులు ఉన్నారు.



గూడూరు ఆర్డీఓ పి.అరుణ్‌బాబు కుమారుడు ఆర్నిత్ మొదటి పుట్టినరోజు వేడుక ఇటీవల గూడూరు పి.వి.ఆర్ కళ్యాణ మండపంలో వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొనకా దేవసేన, ఆర్డీఓ కుటుంబసభ్యులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.

శ్రీను గల్పిక

# మహావిష్ణువుకే షాకిచ్చిన చంద్రబాబు

వైకుంఠంలో శ్రీ మహావిష్ణువు శేషపాన్పుపై తలక్రింద డన్‌లప్ దిండు వేసుకుని శయనించి ఎదురుగా ఎల్‌సిడి స్క్రీన్‌పై 'బాహుబలి-2' సినిమా చూస్తున్నాడు. మహాలక్ష్మీదేవి 'నవరత్న' ఆయిల్‌తో ఆయన కాళ్లకు మర్ధన చేస్తూ... స్వామి, ఆ చిత్రంలో కనిపిస్తున్న కోటలు, ఏనుగులు, యుద్ధాలు... అన్నీ నిజమైనవేనా? అని అడిగింది. అందుకు విష్ణుమూర్తి... అవన్నీ గ్రాఫిక్స్ దేవి అని చెప్పాడు. గ్రాఫిక్స్ అనగా ఏమని లక్ష్మీదేవి అడిగింది. ఎలా చెప్పాలో తెలియక విష్ణుమూర్తి కొంచెం సేపు కిరీటం తీసి తలగోక్కున్నాడు. తర్వాత ఆయనకు హైటెక్‌రత్న చంద్రబాబు గుర్తుకువచ్చాడు. వెంటనే ఆయన... గ్రాఫిక్స్ అనగా చంద్రబాబు కట్టే అమరావతి రాజధాని లాంటిదన్నమాట! లేనిది ఉన్నట్లుగా సృష్టించడం... వూహల్లో వున్న చిత్రాన్ని కంప్యూటర్‌లో డిజైన్ చేయడం... దానిని పత్రికల్లో అచ్చు వేయించుకోవడం... అని చెప్పాడు. అంతలో 'నారాయణ నారాయణ' అంటూ అక్కడకు నారదమహర్షి వచ్చాడు. ఆయన్ను చూడగానే విష్ణుమూర్తి ఎడమకన్ను అదిరింది. తమ మధ్య ఏం ఫిటింగ్ పెడతాడోనని ఆయన లోలోపల టెన్షన్ పడసాగాడు. ఏం నారదా, భూలోకంలో విశేషాలేమిటి, ప్రజలు అనుక్షణం నన్ను స్మరించుకుంటున్నారా? వారి జీవాన్ని దైవాన్ని నేనేనని పూజిస్తున్నారా? అని విష్ణుమూర్తి అడిగాడు. దానికి నారదుడు... భూలోకంలో మీకు కాంపిటీటర్లు తయారయ్యారు స్వామి. ప్రజలకు తిండి పెట్టినా మేమేనంటున్నారు, నీళ్ళిచ్చినా మేమేనంటున్నారు. దేవుళ్ళను బదులు తమను తలచుకోవాలని అక్కడి రాజకీయ నాయకులంటున్నారు... అని చెప్పాడు. ఎవరా రాజకీయ నాయకుడు... అని విష్ణుమూర్తి ఆవేశంగా అడిగాడు. ఇంకెవరూ మీరు ఇంతకుముందే అమ్మవారితో అన్నారుగా... ఆయనే, అమరావతి గ్రాఫిక్స్ రాజధాని రూపశిల్పి చంద్రబాబు. ఆయనేమంటున్నాడో ఇప్పుడే లైవ్‌లో చూడండి అంటూ నారదుడు తన వేళ్లతో ఎర్త్‌మీదకు జూమ్‌చేసి చూపించాడు.

★★★★★

అది కర్నూలు జిల్లా నంద్యాల. హైటెక్‌రత్న చంద్రబాబు ఎన్నికల ప్రసంగం చేస్తున్నాడు. మీరు నేనిచ్చిన రేషన్ బియ్యంతో అన్నం వండుకుంటున్నారు. నేనిచ్చిన గ్యాస్‌స్టౌపై వంట చేస్తున్నారు. నేనిచ్చిన హెరిటేజ్ నెయ్యి, కందిపప్పు, టాటా ఉప్పుతో పప్పు చేసుకుంటున్నారు. నేనిచ్చిన ఎన్టీఆర్ సుజలస్రవంతి నీళ్ళు తాగుతున్నారు. నేనిచ్చిన సైకిళ్ళు తొక్కుతున్నారు. నేనిచ్చిన పింఛన్‌లు తీసుకుంటున్నారు. నేను వేయించిన సిమెంట్ రోడ్లపై తిరుగుతున్నారు, నేను కట్టించిన ఎన్టీఆర్ ఇళ్లలో ఉంటున్నారు, మీరు నాకు కాకపోతే ఇంకెవరికి వేస్తారు ఓట్లు... ఇవన్నీ తీసుకోవాలంటే మీరు చచ్చినట్లు నాకే వెయ్యాలి ఓట్లు అని చెప్పి చంద్రబాబు ముగించాడు. ఆయన మాటలతో అక్కడున్న జనమంతా నోర్లు తెరిచారు.

★★★★★

వైకుంఠంలో లైవ్‌షోలాగా అది చూసిన విష్ణుమూర్తి... ఔరా చంద్రబాబు... అన్నీ నువ్వే ఇస్తే ఇక మేం ఏం చేసినట్లు అని ఆశ్చర్య పోతుండగా... లక్ష్మీదేవి వుండి... అతను అన్నదాంట్లో తప్పేముంది స్వామీ, అతను గొప్ప దానకర్ణుడులాగున్నాడు. కాబట్టే కదా పూర్వీకులు ఇచ్చిన ఆస్తులను తెగనమ్మి ప్రజలకు ఇళ్లు, రోడ్లు, సైకిళ్లు, ఆహారం, పింఛన్‌లు ఇచ్చినట్లున్నాడు. అంతటి ధర్మదాత వారి నుండి ఓట్లను ఆశిస్తే తప్పేంటని అడిగింది. నీ తెలివి తెల్లారినట్లే వుంది దేవి. ఆయన అవన్నీ ఇచ్చింది సొంత ఆస్తులనమ్మికాదు, అదంతా ప్రజల డబ్బే. ఇంకా చెప్పాలంటే ఆయన ఎక్కే విమానం, కూర్చునే కుర్చీ, ఉండే ఏసి గది, తీసుకునే జీతం ప్రజల సొమ్మే... ఇతనికి తగిన పాఠం చెబుతాను అని విష్ణుమూర్తి "ఓంహ్రీం ధాంధాం" అని మంత్రం చదివాడు.

★★★★★

చంద్రబాబుకు హైదరాబాద్ మీదకు మనసు మళ్లడంతో గన్నవరం ఎయిర్‌పోర్టులో విమానం ఎక్కాడు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కాలు పెట్టాడు. ఆయన అడుగుపెట్టాడో లేదో... ఎదురుగా వై.యస్.రాజశేఖరరెడ్డి... చంద్రబాబు నీక్కొంచెమన్నా బుద్ధుందంటయ్యా, అస్తమానం నన్ను విమర్శిస్తూ నేను కట్టించిన ఎయిర్‌పోర్టులో అడుగుపెడతావా? సిగ్గుందా నీకు అని నేనడుగుతున్నాను అని నిలదీసాడు. చంద్రబాబుకేమీ అర్థంకాక బిత్తరచూపులు చూస్తున్నంతలోనే వై.యస్. మాయమయ్యాడు. చంద్రబాబు ఆ షాక్ నుండి తేరుకుని బయటకొచ్చి జూబ్లీహిల్స్‌లోని ఇంటికి పోవడానికి కారెక్కాడు. కారు ఔటర్‌రింగ్‌రోడ్డు మీద దూసుకుపోసాగింది. అంతే కారులో చంద్రబాబు పక్కన పి.వి.నరసింహారావు ప్రత్యక్షమయ్యాడు. ఆయన్ను చూడగానే బాబుకు నోట మాటరాలేదు. ఎక్కడలేని ధైర్యాన్ని కూడతెచ్చుకుని ఏం సార్, స్వర్గం నుండి ఇదేనా రావడం అని అడిగాడు. అందుకు పి.వి... ఈ పాపిష్టి రాజకీయ నాయకులున్న భూమ్మీదకు రాకూడదనుకున్నా, కాని వచ్చేలా చేసావు. ఈ ఔటర్ రింగ్‌రోడ్డు నా పేరు మీద వుంది. మా కాంగ్రెస్ ప్రభుత్వంలోనే దీనిని వేశారు. ఈ రోడ్డు మీద పోవడానికి నీకు మనసెలా వచ్చింది. నీక్కొంచెమన్నా ఆత్మాభిమానం ఉందా? అని ప్రశ్నించి మాయమయ్యాడు. చంద్రబాబుకు మైండ్ బ్లాక్ అయ్యింది. కారు జూబ్లీహిల్స్‌లోకి వచ్చింది. ఏదో మనసు బాగాలేదు, ఏదేదో అవుతుంది. పెద్దమ్మతల్లికి దండం పెట్టుకుని పోదామని చెప్పి చంద్రబాబు పెద్దమ్మతల్లి గుడి దగ్గర ఆగాడు. అంతే ఆయనకు ఎదురుగా పి.జనార్ధన్‌రెడ్డి.... నేను కట్టించిన గుడిలోకి రావడానికి నీకు ఏం అర్హత వుంది. ఈ గుడికి ఏమన్నా దానం చేసావా? గోపురం కట్టించావా? గ్రానైట్ వేయించావా? అని ప్రశ్నించాడు. చంద్రబాబు బిత్తరపోయాడు. వరుస షాక్‌లతో జడుపు జ్వరం వచ్చింది. కారెక్కి డ్రైవర్‌తో 'నిమ్స్' ఆసుపత్రికి పోనీయమన్నాడు. 20నిముషాల ప్రయాణం తర్వాత నిమ్స్‌కు చేరుకున్నాడు. అక్కడ డాక్టర్, చంద్రబాబును పరీక్షించి జ్వరం తగ్గడానికి ఇంజక్షన్ చేసే సమయంలో ఆయన ముందు నిజాం నవాబు ప్రత్యక్షమయ్యాడు. నేను కట్టించిన ఆసుపత్రిలో వైద్యం ఎలా చేయించుకుంటావ్... వెళ్లు ఇక్కడ నుండి అని కసిరాడు. అంతే చంద్రబాబుకు ఇంకా షాక్ తగిలి అక్కడనుండి పరుగెత్తాడు. అలా పరుగెత్తి అలసిపోయి దాహంగా ఉండడంతో ఓ మున్సిపల్ కొళాయి వద్ద ఆగాడు. ట్యాప్ తిప్పి నీళ్లు తాగబోతుండగా... పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రత్యక్షమై... నువ్వు తాగేనీళ్ళు ఎలా వచ్చాయో తెలుసా అని అడిగాడు. నెహ్రూను చూడగానే చంద్రబాబు ఎలాంటి షాక్‌కు గురి కాలేదు. ఈరోజు స్వర్గానికి, నరకానికి కంబైన్డ్‌గా సెలవిచ్చినట్లున్నారు. అందుకే అందరూ కట్టగట్టుకుని తనను ఏడిపించడానికి వస్తున్నారనుకుని... ఈ నీళ్ళు ట్యాప్‌లోనుండి వస్తాయన్నాడు. అందుకు నెహ్రూ నీ మాత్రం తెలివి నాకూ వుంది. నీళ్ళు ట్యాప్‌లో నుండే వస్తాయి. ఆ ట్యాప్‌లోకి నీళ్లు శ్రీశైలం డ్యాం నుండి వస్తాయి. ఆ డ్యాం కట్టించింది నేనే... కాబట్టి ఆ నీళ్ళు నువ్వు తాగవచ్చా? అని క్వశ్చన్ వేసాడు. చంద్రబాబు ఇంకేం మాట్లాడలేక అక్కడనుండి ట్యాంక్‌బండ్‌కు చేరుకుని బుద్ధుని విగ్రహం చూస్తూ కూర్చున్నాడు. అప్పుడు ఆయన భుజంపై ఓ చేయి పడింది. పక్కకు చూసాడు. ఆయనకు మామ, జనానికి అన్నగారైన నందమూరి తారక రామారావు. చంద్రబాబు ఆయనతో... ఈ ట్యాంక్‌బండ్‌ను నువ్వే కట్టించా నంటావ్, నాకు ఇక్కడ కూర్చునే అర్హత లేదంటావ్... అంతేగా నువ్వడిగేది అని అన్నాడు. దానికి ఎన్టీఆర్... నేను కష్టపడి సంపాదించుకున్న ముఖ్యమంత్రి కుర్చీయే నాది కాకుండా పోయింది. ఈ ట్యాంక్‌బండ్ ప్రజల సొమ్ముతో కట్టించింది. ఇది నాది కాదు, నీది కాదు అందరిదీ. భేషుగ్గా కూర్చో అని చెప్పాడు. అప్పుడు చంద్రబాబుకు జ్ఞానోదయమైంది... ఎన్టీఆర్ రెండుచేతులు పట్టుకుని నన్ను క్షమించండి మామా... ఇంకెప్పుడూ అది నేను చేసాను, ఇది నేను చేసాను అని స్వార్థంతో మాట్లాడను... అని చెప్పాడు. వైకుంఠం నుండి ఈ సీన్ చూస్తున్న విష్ణుమూర్తి చూసావా దేవి... నిముషాలలో వై.యస్., పి.వి., నిజాం, పి.జనార్ధన్‌రెడ్డి, నెహ్రూ, ఎన్టీఆర్‌లను ఆయన ముందుకు పంపించి అతనిలో ఎలాంటి మార్పును తెచ్చానో అని గర్వంగా అన్నాడు. అంతలో ఏబిసిడి ఛానెల్ వాళ్ళు చంద్రబాబు వద్దకు వచ్చారు. నోరు ముందు మైకు పెట్టి... ఏపిని వదిలి ఈరోజు ఇలా వచ్చారేమని అడిగారు. అందుకు చంద్రబాబు... ఈ హైదరాబాద్‌ను నేనే నిర్మించాను, హైటెక్ సిటీని నేనే కట్టించా, ఔటర్‌రింగ్‌రోడ్ నేనే వేయించా, ట్యాంక్‌బండ్ నేనే తవ్వించా... హైదరాబాద్ అభివృద్ధి నా పుణ్యమేనని చెప్పసాగాడు. వైకుంఠం నుండి అది చూస్తున్న విష్ణుమూర్తి... అంతలోకే మారిపోయావా చంద్రబాబు అని నోరెళ్లబెట్టాడు.

## మేషం



అశ్వని, భరణి, కృతిక 1 పాదము

ఖర్చులు ఎక్కువైనా వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి, ఆదాయం బాగుంటుంది. ప్రభుత్వ అనుమతులు, బ్యాంకు ఋణాలు లభించగలవు. సోదరవర్గం నుండి శుభవార్తలు వింటారు. స్థిరాస్తుల మీద, షేర్ల మీద ఆదాయం ఉంటుంది. కుటుంబసౌఖ్యము బాగుంటుంది. ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. వ్యవహారాలలో వ్యతిరేకతపోతుంది. ఆరోగ్యం బాగుంటుంది.

## వృషభం



కృతిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశీర్ష1, 2పాదాలు

ఆర్థిక పరిస్థితి బాగుండి, వ్యాపారాలలో వృద్ధి, ఆదాయం బాగుంటుంది. వృత్తి పరంగా పెరుగుదల, తీరికలేకపోవడం ఉంటుంది. దూరప్రయాణాలు తప్పని సరి. అనుకున్న పనులు సవ్యంగా జరుగుతాయి. ప్రభుత్వ అనుమతులు లభిస్తాయి. తొందరపాటు మాటలు, నిర్ణయాలు లేకుండా జాగ్రత్తపడాలి. సంతానం వల్ల కలిగిన సమస్యలు సర్దుబాటు కాగలవు.

## మిధునం



మృగశీర్ష 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3పాదాలు

అనుకున్న పనులు ధైర్యంగా నిర్వహిస్తారు. వృత్తి వ్యాపారాలలో సామాన్య వృద్ధి, రాబడి ఉంటుంది. మీ సలహాలు సూచనలను ఇతరులు ఆమోదిస్తారు. గృహ వస్తు వాహన రిపేర్లుంటాయి. ఇతరులకు హామీలు, అప్పులు ఇవ్వవద్దు. అనుకోని ఖర్చులు పైనబడగలవు. బంధువులతో విభేదాలు, చికాకులుంటాయి. బిడ్డల విద్యా, ఉద్యోగ విషయాలలో శుభవార్తలు వింటారు.

## కర్కాటకం



పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష

వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఆదాయం పెరుగుతుంది. వృత్తిపరంగా అవకాశాలు బాగుంటాయి. అయితే కుటుంబఖర్చులు పెరుగుతాయి. వ్యవహారాలను జాగ్రత్తగా నిర్వహించాలి. బంధుమిత్రులను కలుసుకుంటారు. ఉన్నతవిద్యావకాశాలు బాగుంటాయి. అనుకున్న పనులు ప్రశాంతంగా నిర్వహిస్తారు. పెట్టుబడులకు అవకాశాలుంటాయి.

## సింహం



మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

వృత్తి వ్యాపారాలు సామాన్యంగా జరుగుతాయి. స్వల్ప విషయాలపై బంధువర్గంలో విభేదాలు రావచ్చును. కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి. అనుకున్న పనులు సవ్యంగా సాగినా టెన్షన్ పడుతుంటారు. సన్నిహితుల వల్ల సమస్యలు రావచ్చును. స్థిరాస్తులపై, పెట్టుబడులపై ఆదాయముంటుంది. కొత్త కాంట్రాక్టులు, నిర్మాణాలు లభించి ముందుకు సాగుతారు.

## కన్య



ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

ఖర్చులు పెరుగుతాయి. వృత్తి వ్యాపారాలు సంతృప్తికరంగానే ఉంటాయి. ముఖ్యవిషయాలపై నిర్ణయాలు తీసికొనేటప్పుడు జాగ్రత్త పడండి. కొత్త వ్యాపారాలకు పెట్టుబడులకు అవకాశాలు బాగుంటాయి. ఉద్యోగులకు గుర్తింపు గౌరవాలు, అధికారుల సహకారం బాగుంటుంది. కోర్టు వ్యవహారాలలో అనుకూలత, ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి.



బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు

బాలాజీనగర్, నెల్లూరు

## రాశి - మీ వాసి

తేది. 30.6.2017 నుండి
తేది. 6.7.2017 వరకు

ఈ వారం వృషభంలో శుక్రుడు, మిధునంలో రవి కుజులు, కర్కాటకంలో బుధుడు, సింహంలో రాహువు, కన్యలో గురువు, వృశ్చికంలో శని, కుంభంలో కేతువు, కన్య తుల వృశ్చికరాశులలో చంద్రుడు సంచరిస్తారు.

### పంచాంగము

ఆషాఢ మాసమున మహూర్తములు లేవు.
జూలై 4వ తేదీ మంగళవారము తొలిఏకాదశి.

### ఆషాఢ మాస శుక్లపక్ష తిథులు

| | | | |
|---|---|---|---|
| తేది. 30 | శుక్ర | సప్తమి | రా॥ గం.10.0వ॥ |
| తేది. 1 | శని | అష్టమి | రా॥ గం.10.05వ॥ |
| తేది. 2 | ఆది | నవమి | రా॥ గం.10.41వ॥ |
| తేది. 3 | సోమ | దశమి | రా॥ గం.11.44వ॥ |
| తేది. 4 | మంగళ | ఏకాదశి | రా॥ గం. 1.12వ॥ |
| తేది. 5 | బుధ | ద్వాదశి | రా॥ గం.3.00వ॥ |
| తేది. 6 | గురు | త్రయోదశి | రా॥ గం.4.58వ॥ |

## తుల



చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

ఆర్థికంగా బలపడే ప్రయత్నాలలో అనుకూలత కలదు. వృత్తి వ్యాపారాలు సామాన్యంగా జరుగుతుంటాయి. ఆదాయానికి తగ్గ ఖర్చులుంటాయి. పిల్లల విద్య, వివాహ విషయాలపై కృషి చేస్తారు. కొన్ని పనులు అనుకోకుండా పూర్తి కాగలవు. కొత్త పరిచయాలు, దూర ప్రయాణాలుండవచ్చును. ఉద్యోగ ప్రయత్నాలలో అనుకూలత కలదు.

## వృశ్చికం



విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

అనవసరపు వ్యవహారాలలో తల దూర్చ వద్దు. ఉద్యోగులు బాధ్యతలందు నిర్లక్ష్యము చూపవద్దు. పనులు నిదానంగా జరుగుతాయి. వృత్తి జీవనము సంతృప్తినిచ్చినా, వ్యాపార వర్గాలకు అవకాశాలు తగ్గుతాయి. అనుకోని ఖర్చులు పైనబడగలవు. బంధుమిత్రుల సహకారంతో ఒక సమస్య నుండి బయటపడతారు. కుటుంబసౌఖ్యం బాగుంటుంది.

## ధనుస్సు



మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

మాటలలోనూ, చేతలలోను తొందరపాటు ఉంటుంది. వృత్తి వ్యాపారాలలో వనరులు, ఆదాయము బాగుండినా ఖర్చుల భారం పెరుగుతుంది. కోర్టు వ్యవహారాలు వాయిదా పడగలవు. శుభకార్య ప్రయత్నాలలో అనుకూలత తక్కువ. ఉద్యోగసౌఖ్యం, అధికార వర్గ సహకారం బాగుంటుంది. ఉద్యోగార్థులకు అవకాశాలున్నాయి. అనుకోని దూరప్రయాణాలుంటాయి.

## మకరం



ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

స్థిరాస్తుల లావాదేవీలు, పెట్టుబడుల ప్రయత్నాలు వాయిదా వేసికొనడం మంచిది. ప్రభుత్వ అనుమతులందు ఆలస్యం జరుగుతుంది. వృత్తి వ్యాపారాలు సామాన్యంగా జరిగి, సామాన్య ఆదాయముంటుంది. అవసరాలకు ఋణాలు చేస్తారు. శుభకార్య నిర్ణయాలు జరగవచ్చు. దూరప్రయాణాలుంటాయి. అనుకున్న పనులను లౌక్యంగా జరుపుకోవాలి.

## కుంభం



ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

అనుకున్న పనులు సరిగా జరుగక టెన్షన్ పడుతుంటారు. బంధువర్గంతో విభేదాలు చోటుచేసికొంటాయి. వ్యాపారవర్గాలకు అభివృద్ధి అవకాశాలు తగ్గి, ఆదాయ విషయంలో అసంతృప్తి ఉంటుంది. ఆర్థిక వ్యవహారాలు నడిపేటప్పుడు జాగ్రత్త అవసరం. ఉద్యోగ వర్గాలకు పనిభారం, శ్రమ ఉంటుంది. ఆరోగ్యపరంగా ఇబ్బందిపడతారు. షేర్లమీద లాభాలుంటాయి.

## మీనం



పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

కొత్త ఆర్థిక ప్రయత్నాలందు అనుకూలత, వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి ఆదాయం బాగుంటుంది. అనుకున్న పనులు నెరవేరతాయి. పెట్టుబడులకు అవకాశాలు, స్థిరాస్తుల పైన ఆదాయం, షేర్ల మీద ఆదాయం ఉంటుంది. బిడ్డలకు ఉన్నతవిద్యావకాశాలు దొరకడం, శుభకార్య నిర్ణయాలు జరగడం ఉంటుంది. ఉద్యోగులకు పనులు సాఫీగా జరిగిపోతాయి.

# 'నీట్'లో మెరిసిన రత్నం



నీట్ ఫలితాల్లో రత్నం మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారని 'రత్నం' విద్యాసంస్థల ఛైర్మన్ కె.వి.రత్నం తెలియజేశారు. ఈ నెల 23న అకాడమీలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. జొన్నలగడ్డ ప్రీతి 590 మార్కులు సాధించిందని, అదేవిధంగా విష్ణువర్ధన్‌రెడ్డి 572, కె.శివానీ 564, మునిసాయి వర్షిత్ 564, ఆర్.రాంసాయి 562 మార్కులు సాధించారని ఆయన పేర్కొన్నారు. మరో 20మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించగా, ఇంకో 20మంది 450 పైగా మార్కులు సాధించారని, 130మంది విద్యార్థులు 400కు పైగానే మార్కులు సాధించారని ఆయన ఈ సందర్భంగా వివరించారు.

# జాప్ నెల్లూరు జిల్లా నూతన కార్యవర్గం




జాప్ నెల్లూరు జిల్లా నూతన కార్యవర్గాన్ని 24వ తేదీ జాప్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్ ప్రకటించారు,. జిల్లా అధ్యక్షులుగా ద్వారం వేణుగోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎన్. చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా నాగభూషణం, పాశం సాయిరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా శోభన్, జి .రాజ్యలక్ష్మీ కీర్తి, సంయుక్త కార్యదర్శులుగా డి.రాజేష్, పి.వెంకట్రామిరెడ్డి, ఎ.రవీంద్రరెడ్డి, కోశాధికారిగా ఎ.బాలకోటయ్య, కార్యవర్గ సభ్యులుగా శివప్రసాద్, బాబు, కె.వర్షీప్రసాద్, కె.రాము, పాశం రవికుమార్, రఫీ, కాంక్షతేజ,దామోదర్ రెడ్డి, మధులను నియమించారు.

# రోటరీ గవర్నర్‌కు సన్మానం



నెల్లూరు మాగుంట లేఅవుట్‌లోని శ్రీనివాసులురెడ్డి నివాసంలో బుధవారం రోటరీ గవర్నర్ శ్రీరామమూర్తిని ఘనంగా సత్కరించారు. రోటరీ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పలు సేవా కార్యక్రమాలకు వితరణగా 2016-17 సంవత్సరానికి రోటరీ లయన్స్ నుంచి భారీగా డొనేషన్లు వసూలు చేసి రోటరీ ఇంటర్నేషనల్‌కు అందజేసిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన్ను సన్మానించారు. వొమ్మిన నాగ సతీష్ బాబు, కొండా శేఖర్‌రెడ్డి, ప్రతాప్ రెడ్డి, నీరజమ్మ, సుధాకర్‌రెడ్డి మరియు రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

# అందరూ కలిసి పనిచేస్తేనే అభివృద్ధి

## - జిల్లా కేంద్ర సహకారబ్యాంకు ఛైర్మన్ మెట్టుకూరు




అందరూ కలిసి పనిచేస్తేనే నూరేళ్ల చరిత్రగల కేంద్ర సహకార బ్యాంకును అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్లగలమని జిల్లా కేంద్ర సహకారబ్యాంకు ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి పేర్కొన్నారు. 28వ తేదీ నెల్లూరులోని బ్యాంకు సమావేశ మందిరంలో బ్యాంకు పాలకవర్గ సమావేశం జరిగింది. కుర్చీల్లో కూర్చుంటే పనులు కావని, బ్యాంకు డైరక్టర్లు, అధికారులు రైతుల వద్దకు పోవాలని, బ్యాంకుపై వారిలో విశ్వాసం కలిగించాలని, బ్యాంకు ద్వారా వారిని ఆదుకునే చర్యలు చేపట్టాలని కోరారు. పాలకవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆయన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఉద్యోగులకు ఇంత వరకు పింఛన్ సౌకర్యం లేదు. మొట్ట మొదటగా మెట్టుకూరు ధనుంజయరెడ్డి దీనికి శ్రీకారం చుట్టారు. నూతన పింఛన్ పథకం ద్వారా 50శాతం, ఉద్యోగుల జీతాల నుండి జమ చేసిన 50శాతం మొత్తంతో రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగులకు నెలనెలా పింఛన్ ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. బ్యాంకు వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సహకార బ్యాంకు శతవర్ష అనే డిపాజిట్ పథకం ప్రవేశపెట్టి డిపాజిట్లపై 8శాతం వడ్డీని ఇస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది జూన్ వరకు బ్యాంకు డిపాజిట్లు 212.50కోట్లుండగా, 137 కోట్ల రుణాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. రైతు వికాస్ పథకం క్రింద 200కోట్లు, పాడిపరిశ్రమకు 100కోట్లు దీర్ఘకాలిక ఋణాలుగా అందజేయడం జరుగుతుందన్నారు. పాడిపరిశ్రమ ఋణాలలో ఎస్సీ, ఎస్టీలకు 33శాతం, ఇతరులకు 25శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది రైతులకు విత్తనాల సరఫరా కోసం 43సంఘాలకు 1.13కోట్లు బ్యాంకు గ్యారంటీ ఇచ్చామని ఆయన తెలిపారు. ఈ ఏడాది పంట ఋణాలలో 10శాతం ఋణాలను కౌలురైతులకు అందజేస్తామన్నారు. రైతు రథం పథకంలో వాణిజ్య బ్యాంకులతో సమానంగా సహకార బ్యాంకులను కూడా కలిపినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సహకార బ్యాంకు ఉద్యోగుల పదవీవిరమణ వయసును కూడా 58ఏళ్ల నుండి 60ఏళ్లకు పెంచినట్లు ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో బ్యాంకు ఉపాధ్యక్షులు నల్లపరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, బ్యాంకు సిఇఓ సరిత, డిసిఓ సుధాభారతి, నాబార్డ్ ఏజిఎం రమేష్‌బాబు, బ్యాంకు డైరెక్టర్లు పాల్గొన్నారు.

## శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో...

# 9 నుంచి వేడుకగా గురుపూర్ణిమ మహోత్సవాలు



గురుపూర్ణిమను పురస్కరించుకుని జులై 9 నుంచి 18వ తేదీ వరకు నెల్లూరు నగరంలోని గాంధీనగర్ (ట్రంకురోడ్డు)లో వున్న శ్రీ షిర్డి సాయి మందిరంలో గురుపూర్ణిమ మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా 9 నుంచి 15వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, సామూహిక అష్టోత్తర సహస్రనామ పూజలు నిర్వహిస్తామని మందిరం కార్యవర్గసభ్యులు మన్నెం అమరనాథ్ రెడ్డి, పైడిపాటి సుధాకరరావు, కొల్లి శ్యాంసుందర్‌రెడ్డి, శ్రీమతి దువ్వూరి జయమ్మ, బి.మోహన్‌రావు తెలిపారు. అదేవిధంగా, 9 తేది నుంచి 15వ తేది వరకు ఏడు రోజుల పాటు ప్రతిరోజు సాయంకాలం 6.30గంటల నుండి సామూహిక లలితా సహస్ర నామ పారాయణం, తదుపరి హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 15వ తేది సాయంత్రం బాబావారికి నేత్రపర్వంగా పుష్పయాగం నిర్వహిస్తామన్నారు. ఈ యాగానికి భక్తులు వివిధ రకాల పుష్పాలను (బంతిపూలు మినహా) సమర్పించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా 9 నుంచి 15వ తేది వరకు ప్రతిరోజు ఉదయం పూజ అనంతరం షిరిడి హారతులుంటాయని, ఆ తదుపరి భక్తులకు బాబావారి తీర్థప్రసాద వినియోగం వుంటుందని పేర్కొన్నారు.

17వ తేది సాయంత్రం 6 గంటలకు వైభవాతి వైభవంగా బాబావారికి నగరోత్సవం నిర్వహిస్తామని, శోభాయమానమైన పుష్పాలంకారంతో మంగళవాయిద్యాలు, బాణసంచా వేడుకలతో జరిగే ఈ ఉత్సవం మరెంతో కన్నులపండువగా ఉంటుందన్నారు.

18వ తేది మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నదానం నిర్వహిస్తామని, భక్తులందరూ ఈ మహోత్సవాల్లో పాల్గొని బాబావారి కృపకు పాత్రులు కావాలని మందిరం నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.


ఓం నమో వేంకటేశాయ

శుభాకాంక్షలు



చెన్నై, టి-నగర్‌లోని తిరుమల తిరుపతి దేవస్థానముల సమాచార కేంద్రము మరియు శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయ పాలకమండలి అడ్వయిజరి సభ్యుడిగా నియమింపబడిన కలికి రంగారెడ్డి గారికి మా శుభాకాంక్షలు.

మిత్రులు

చెన్నై - నెల్లూరు.


# 124వ వాకర్స్ ఇంటర్నేషనల్ కౌన్సిలింగ్ సమావేశం



124 వ వాకర్స్ ఇంటర్నేషనల్ కౌన్సిలింగ్ సమావేశం ఈనెల 25, 26న రాజమండ్రిలో జరిగింది. ఈ సమావేశానికి వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ చెలికాని సీతారామయ్య అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ సమావేశంలో ప్రస్తుతం వున్న వాకర్స్ క్లబ్‌లు 1200 నుండి 2000 క్లబ్‌ల వరకు చేయాలని తీర్మానించారు. 1500 యంజీఎఫ్ లను 3000 యంజిఎఫ్ లుగా చేయాలని తీర్మానించారు. ప్రస్తుతం నిక్ క్లబ్‌లుగా వున్నవాటిని రెన్యూవల్ చేయాలని తీర్మానించారు. వాకర్స్ ఇంటర్నేషనల్ అభివృద్ధి కొరకు రూ.2లక్షలు విరాళం ఇచ్చి ఎన్‌డోమెంట్ దాతగా నిలిచిన బండి వేణుగోపాల్‌రెడ్డి, రూ.50 వేలు విరాళం ఇచ్చి గోల్డ్ డోనర్ దాతగా నిలిచిన ఏరియా-2 వైస్‌ప్రెసిడెంట్ నేతాజీ సుబ్బారెడ్డి, రూ.30వేలు విరాళం ఇచ్చి సిల్వర్ డోనర్‌గా నిలిచిన విఆర్‌సి వాకర్స్ ప్రెసిడెంట్ పట్టాభిరామిరెడ్డిని వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ చెలికాని సీతారామయ్య, మాజీ వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ కృష్ణకుమారి, పద్మనాభరావు, నాగభూషణం, డా. యంవి రావు, పివిపి రాజు, యంవి రెడ్డిలను ఘనంగా సన్మానించారు.

# చెంగాళమ్మ సేవలో రంగారెడ్డి జిల్లా జడ్జి

తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా జడ్జి వీరరాజు ఆదివారం నెల్లూరుజిల్లా సూళ్లూరుపేట చెంగాళమ్మ పరమేశ్వరిదేవిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ఛైర్మన్ ముప్పాళ్ల వెంకటేశ్వర్లురెడ్డి, ఇ.ఓ ఆళ్ల శ్రీనివాసులురెడ్డి స్వాగతం పలికి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేకపూజలు చేయించి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆయనను ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు.

## కాలధర్మం

# నూతలపాటి బాలమ్మ



ప్రపంచ తెలుగు సమాఖ్య నెల్లూరుజిల్లా కన్వీనర్, నెక్ కో-ఆర్డినేటర్ నలుబోలు బలరామయ్యనాయుడు అత్తగారైన నూతలపాటి బాలమ్మ జూన్ 22వ తేదీ సంగంలోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆమె వయస్సు 80సంవత్సరాలు. ఈమెకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భర్త రంగయ్యనాయుడు గ్రామంలో పేరుమోసిన రైతు. బాలమ్మ సంగం గ్రామంలో పొదుపులక్ష్మి గ్రూపు లీడర్‌గా వుండి, ఎంతోమంది మహిళలను పొదుపులక్ష్మి గ్రూపులో చేర్పించారు. సంగం గ్రామంలో సాయిబాబా దేవాలయ నిర్మాణానికి ఆమె ఎంతగానో కృషి చేశారు. ఆమె మృతికి సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబసభ్యులకు సానుభూతి తెలుపుతోంది 'లాయర్'.

# వ్యవసాయ పాలిటెక్నిక్ కాలేజీకి భవనాలు

పొదలకూరులోని వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల భవనాలను వచ్చే విద్యా సంవత్సరానికల్లా నిర్మిస్తామని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ దామోదరనాయుడు తెలిపారు. సోమవారం ఆయన పొదలకూరులోని చిరుధాన్య పరిశోధనాస్థానం, ఏ.జి పాలిటెక్నిక్ కళాశాలలను పరిశీలించారు. మరో నెల రోజుల్లో ఈ కళాశాలను సోమశిలకు తరలిస్తామన్నారు. 2005లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో పొదలకూరుకు ఏజి పాలిటెక్నిక్ కళాశాల మంజూరైందని, అయితే ఆ తర్వాత నిధుల విడుదలలో జాప్యం జరగడంతో సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదురయ్యాయని అన్నారు. అక్కడ నీటి వసతి లేక ఇన్నాళ్ళు పొదలకూరులో నిర్వహించామని, త్వరలో సోమశిలకు తరలిస్తామన్నారు. వింజమూరు ప్రాంతంలో వ్యవసాయ కళాశాలను నిర్మించేందుకు కృషి చేస్తున్నామని వి.సి ఈ సందర్భంగా తెలిపారు. ఇందుకు భూమిని కూడా సేకరించడం జరిగిందని, ఐసిఆర్ నుంచి నిధులు విడుదలయ్యే అవకాశం వున్నందున కళాశాల మంజూరవుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా జిల్లాలోని చింతలదేవిలో వెటర్నిటీ యూనివర్శిటీ ఏర్పాటయ్యే అవకాశం వుందని, జిల్లాలో మరో కృషి విజ్ఞానకేంద్రం కూడా ఏర్పాటయ్యేందుకు కృషి జరుగుతోందని ఆయన వెల్లడించారు.

ఈ సందర్భంగా వైస్‌ఛాన్సలర్ వెంట రీసెర్చ్ డైరెక్టర్ టిసిఎం నాయుడు, చిరుధాన్య పరిశోధనాస్థానం ప్రధాన శాస్త్రవేత్త దేగపూడి కోదండరామిరెడ్డి, శాస్త్రవేత్తలు వెంకటేశ్వర్లు, శివజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# స్వామి బ్రహ్మానందతీర్థ.. కన్నుమూత

కోవూరు మండలంలోని ఇనమడుగు గ్రామంలో వున్న సత్యానంద ఆశ్రమానికి చెందిన వశిష్ఠ పీఠాధిపతులు పూజ్యశ్రీ బ్రహ్మానందతీర్థ స్వామి అనారోగ్యంతో సోమవారం కన్ను మూశారు. ఆయన వయసు 85 సంవత్సరాలు. విజయనగరం జిల్లా కళ్ళేపల్లి అగ్రహారంలో జమీందార్ల కుటుంబంలో జన్మిం చిన బ్రహ్మానందతీర్థ చిన్నతనంలోనే వైరాగ్యాన్నిపొంది 1957లో ఇక్కడి సత్యానందాశ్రమానికి వచ్చారు. అప్పటినుంచి ఆశ్రమంలోనే వుంటూ భక్తులకు ఆధ్యాత్మిక బోధనలు, ప్రవచనాలు చేస్తుండేవారు. స్వామీజీ మరణం పట్ల భక్తులు ఆవేదనకు గురయ్యారు. స్వామీజీ పార్థివదేహాన్ని సందర్శించి కన్నీటి నివాళులర్పించారు.

# డ్రీమ్ ఇండియా కార్పొరేట్ విద్య

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు డ్రీమ్ ఇండియా ఫౌండేషన్ ట్రస్టు సహకారంతో కార్పొరేట్ విద్యను ఉచితంగా అందించేందుకు పేద విద్యార్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా పరీక్షలను ఆదివారం నిర్వహించారు. గూడూరు పట్టణంలోని పేద కుటుంబాలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన ఒకటి, రెండో తరగతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పదేళ్లపాటు ప్రముఖ విద్యాసంస్థల్లో ఉచితంగా విద్యను అందించే క్రమంగా గూడూరు పట్టణంలోని రోటరీ భవనంలో ఎంపిక కార్యక్రమాన్ని నిర్వాహకులు చేపట్టారు. 50మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందులో 10 మంది విద్యార్థులకు ఉచిత విద్యను ఆంగ్ల మాధ్యమంలో అందించేందుకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో డ్రీమ్ ఇండియా ఫౌండేషన్ ఛైర్మన్ బొమ్మిరెడ్డి సురేంద్రరెడ్డి, సభ్యులు దశరథరామిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నాగేంద్రప్రసాద్, కె.మునిగిరీష్ తదితరులు ఉన్నారు.

# భక్తిశ్రద్ధలతో రంజాన్



పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులు నెల్లూరు నగరంలోని వివిధ మసీదులు, ఈద్గాలలో సోమవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేసారు. మతపెద్దలు అందించిన రంజాన్ సందేశాన్ని భక్తిప్రపత్తులతో ఆలకించారు. దర్గామిట్ట బారాషాహీద్ దర్గా, నజీర్‌తోట జనార్ధన్‌రెడ్డి కాలని, సంతపేట తదితర ఈద్గా మైదానాల్లో వేలాదిగా ముస్లింలు నమాజులో పాల్గొన్నారు.

బారాషాహీద్ దర్గా వద్ద రాష్ట్ర మంత్రి నారాయణ, నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నగర మేయర్ అబ్దుల్ అజీజ్, కమిషనర్ ఢిల్లీరావు, నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వైస్ ఛైర్మెన్ ఓపిస్ట్ పెంచలరెడ్డి, కార్పొరేటర్లు, అధికారులు ప్రజాప్రతినిధులు ఒకరినొకరు ఆలింగనాలతో పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అల్లాహ్ దయతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని రాష్ట్రమంత్రి నారాయణ ఆకాంక్షించారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి మాట్లాడుతూ భారత దేశం మతసామరస్యానికి నెలవన్నారు. రంజాన్ సందర్భంగా బారాషాహీద్ దర్గా ఈద్గాలో పోలీస్ యంత్రాంగం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసింది. ప్రత్యేక అవుట్‌పోస్టు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. సంతపేట ఈద్గా మైదానంలో నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్, డిప్యూటి మేయర్ ముక్కాల ద్వారకానాథ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## 4 న శ్రీ కృష్ణ లీలా తరంగ గాత్ర కచ్చేరి..

శ్రీ కృష్ణలీలా తరంగ ప్రచార సమితి ఆధ్వర్యంలో జులై 4న నెల్లూరు టౌన్ హాలులో శ్రీ నారాయణతీర్థుల వారి 342వ జయంతిని పురస్కరించుకుని శ్రీ కృష్ణలీలా తరంగ గాత్ర కచ్చేరిని శ్రీ విజేత ఆర్ట్స్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకురాలు రాళ్ళపల్లి సుబ్బలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యువ కళా భారతి వసుధా రవి గాత్రం, కొమాండూరు వేంకటకృష్ణ వయోలిన్, ఇలపావులూరు పినాకపాణి మృదంగంతో గాత్ర కచ్చేరి జరుగుతుందన్నారు. ముఖ్యఅతిథిగా సర్వేపల్లి మ్యూజిక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సర్వేపల్లి అజయ్‌కుమార్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాప్రియులు పాల్గొని జయప్రదం గావించాలని కోరారు.

# ఉపయోగం లేని మంత్రులు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రులుగా వున్న నాయకులు అటువంటి వారిని ఉపేక్షించకుండా మంత్రివర్గం నుండి తొలగించేవాళ్ళు. కాని, ఇప్పుడు చంద్రబాబు క్యాబినెట్‌ను చూస్తే వివాదరహితులు కన్నా వివాదాస్పద మంత్రులే ఎక్కువుగా వున్నారు. ఇక ఎమ్మెల్యేలు కూడా తక్కువ లేరు. ఈ మంత్రులు, ఎమ్మెల్యేల వల్ల తెలుగుదేశంపార్టీకి రాజకీయంగా మైలేజీ రాకపోగా తీవ్ర నష్టం వాటిల్లుతోంది. విశాఖ భూ కుంభకోణాల విషయంలో మంత్రి గంటా శ్రీనివాసరావుపై పెద్దఎత్తున ఆరోపణలు రావడం తెలిసిందే! స్వయంగా ఆ జిల్లాకు చెందిన మరో మంత్రి అయ్యన్న పాత్రుడే విశాఖ భూదందాపై ముఖ్యమంత్రికి లేఖవ్రాసి సంచలనానికి తెరతీసాడు. విశాఖ భూకుంభకోణ వ్యవహారం మంత్రులు గంటా, అయ్యన్నపాత్రుడుల మధ్య చిచ్చుపెట్టడం జరిగింది. ఇక విశాఖ భూ గోల్‌మాల్ విషయంలో తనపై ఆరోపణలు చేసిన వైకాపా ఎంపి విజయసాయిరెడ్డిపై తెలుగుదేశం ఎమ్మెల్యే(పెందుర్తి) బండారు సత్యనారాయణమూర్తి చేసిన అసభ్యకర వ్యాఖ్యలు ప్రజలకే రోత కలిగించాయి. అది తెలుగుదేశంకే నష్టం కలిగించనుంది. ఇక అగ్రిగోల్డ్ భూముల విషయమై గతం నుండే మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీనిపై గత అసెంబ్లీ సమావేశాలలోనూ అధికార, విపక్షాల మధ్య పెద్ద వాగ్యుద్ధమే జరిగింది. వాస్తవానికి మొన్న మంత్రివర్గ విస్తరణలోనే ప్రత్తిపాటి పుల్లారావు పదవి వూడిపోయి వుండేది. కాకపోతే ఆయనను ఆ సమయంలోనే తీసేస్తే అగ్రిగోల్డ్ భూముల విషయంలో విపక్షం చేసిన ఆరోపణలను నిర్ధారించినట్లవుతుందని భావించి మంత్రివర్గంలోనే కొనసాగించారు. రాజధాని భూముల విషయంలో మున్సిపల్ మంత్రి పి.నారాయణ కూడా పలు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. రాజధాని భూములతో రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడన్నది విపక్షం ప్రధాన ఆరోపణ. మొన్నటివరకు చంద్రబాబు మంత్రివర్గంలో కొనసాగిన పీతల సుజాత, రావెళ్ల కిషోర్‌బాబులు కూడా పలు వివాదాలలో తలదూర్చి చంద్రబాబుకు తలనొప్పి తెచ్చినవాళ్ళే! ఇక బ్యాంకులకు అప్పులు ఎగ్గొట్టాడనే ఆరోపణలున్న కేంద్రమంత్రి సుజనాచౌదరి వల్ల కూడా పార్టీకి ఏ ఉపయోగం లేదు.

ఆయా జిల్లాల్లో పార్టీకి రాజకీయంగా మైలేజీ తెచ్చే మంత్రులు అంతంతమాత్రంగానే వున్నారు. ఒక్క నెల్లూరుజిల్లాకు చెందిన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తప్పితే జిల్లా వ్యాప్తంగా రాజకీయాలను ప్రభావితం చేసే మంత్రులు చంద్రబాబు కొలువులో ఇక లేరనే చెప్పుకోవచ్చు. చిత్తూరులో అమరనాథ్‌రెడ్డి వుంటే పలమనేరుకే పరిమితం. అనంతపురం జిల్లాలో పరిటాల సునీత రెండు, మూడు నియోజకవర్గాలలో మాత్రం ప్రభావం చూపగలదు. కాని అదే జిల్లాకు చెందిన కాల్వ శ్రీనివాసులు తన నియోజకవర్గాన్ని మించి ప్రభావితం చేయలేడు. కడప జిల్లాలో ఆదినారాయణరెడ్డికి తన నియోజకవర్గం జమ్మలమడుగుపైవున్న పట్టు జిల్లాపై లేదు. కర్నూలులో అఖిలప్రియ చూస్తే రాజకీయ అనుభవం లేదు. రేపు నంద్యాల ఉపఎన్నికల్లో ఆమె నాయకత్వ పటిమ ఏ పాటిదో తెలుస్తుంది. ఉపముఖ్యమంత్రి కె.ఇ.కృష్ణమూర్తి కూడా జిల్లా రాజకీయాలను ప్రభావితం చేయగల నాయకుడు కాదు. ప్రకాశం జిల్లాలో శిద్దా రాఘవరావు తన నియోజకవర్గానికే ఎక్కువ. కృష్ణాజిల్లాలో దేవినేని ఉమ కొంతవరకు బెటర్. నిమ్మకాయల రాజప్ప, నక్కా ఆనంద్‌బాబు, సుజయ్‌కృష్ణ రంగారావు, పిన్నమనేని కోటేశ్వరరావు, యనమల రామకృష్ణుడు, కిమిడి కళావెంకటరావులు తమ నియోజకవర్గాలకే ఎక్కువ. వీళ్లెవరూ తాముంటున్న జిల్లాల్లో పూర్తి పట్టు కలిగిన వాళ్ళు కాదు.

క్యాబినెట్‌లో ఇద్దరు ముగ్గురు తప్పితే సమర్థవంతంగా తమ శాఖలు నిర్వహిస్తున్న వాళ్ళు ఇంకెవరూ లేరు. మంత్రుల పనితీరు సరే... ముఖ్యమంత్రి పనితీరుతోనన్నా పార్టీకి మైలేజీ వస్తుందా? అంటే అదీ లేదు. 1995-99ల మధ్య సీఎం చంద్రబాబు వేరే, ఇప్పుడు చంద్రబాబు వేరే! ఆరోజు చంద్రబాబే కాదు, ఆయన క్యాబినెట్‌కి కూడా మంచి పేరుండేది. వాజ్‌పేయి ఇమేజ్‌తో పాటు చంద్రబాబు టీమ్ పనితీరుపై వున్న సానుకూలత వల్లే 1999 ఎన్నికలలోనూ తెలుగుదేశం తిరిగి అధికారంలోకి రాగలిగింది.

ఇప్పుడు చూస్తే మంత్రివర్గమే కాదు, దానికి నేతృత్వం వహిస్తున్న చంద్రబాబు కూడా నీరసంగా ఉంటున్నాడు. ముఖ్యంగా నారా లోకేష్‌కు పెత్తనమప్పగించాక పార్టీకి మైలేజీ బదులు డ్యామేజీ ఎక్కువైంది. సీఎంతో పాటు మంత్రులు కూడా సైడ్‌ట్రాక్‌లోకి మళ్లడంతో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా నిర్వీర్యమవుతోంది.

# భయపడుతున్నాడా?

(మొదటి పేజీ తరువాయి)

అందుకే నంద్యాలలో గెలుపు కోసం అడ్డదారులు తొక్కడానికి సిద్ధమవుతున్నాడు. సభల్లో కూడా శృతిమించి తన స్థాయికి దిగజార్చి మాట్లాడుతున్నాడు. ఇటీవల నంద్యాలలో ఆయన చేసిన ప్రసంగం రాజకీయ విజ్ఞులను నోరెళ్లబెట్టేలా చేసింది. నేనిచ్చిన పింఛన్‌లు తీసుకుంటున్నారు, నేనిచ్చిన రేషన్ తీసుకుంటున్నారు, నేను వేసిన రోడ్లపై తిరుగుతున్నారు. మరి నాకు కాకపోతే ఇంకెవరికి వేస్తారు ఓట్లు, నాకు ఓట్లేయకపోతే అవేమీ తీసుకోవద్దు... ముఖ్యమంత్రిగా వుండి చంద్రబాబు మాట్లాడిన మాటలివి. భారత రాజకీయ చరిత్రలో చంద్రబాబు కన్నా అధ్వాన్నంగా పనిచేసిన ముఖ్యమంత్రులొచ్చారు. కానీ వాళ్ళు ఎప్పుడూ ఇంత హీనంగా మాట్లాడలేదు.

భారత రాజకీయ చరిత్రలో ప్రజల కోసం అమలు చేసే సంక్షేమ పథకాల కోసం ఏ నాయకుడూ సొంత ఆస్తులు అమ్మిన దాఖలాలు లేవు. ప్రజాసేవ కోసం సొంత ఆస్తులను దానం చేసిన నాయకులున్నారు గాని, ఆ జాబితాలో మాత్రం చంద్రబాబు లేదు. రాజకీయాలలో మూడు రకాల నాయకులు కనిపిస్తారు. ప్రజల కోసం పనిచేయాలని రాజకీయాల్లోకి వచ్చి తాతలు, తండ్రులు ఇచ్చిన ఆస్తులను కర్పూరహారతిలా కరిగించిన నాయకులు మొదటి రకం. ఉన్న ఆస్తులను కాపాడుకోవడానికి రాజకీయాల్లోకి వచ్చేవాళ్ళు రెండో రకం. వట్టి చేతుల్తో రాజకీయాల్లోకి వచ్చి కోట్ల రూపాయలు సంపాదించిన వాళ్ళు మూడోరకం. దేశంలో ప్రస్తుతమున్న నాయకులు చాలామంది ఈ మూడోవర్గంలోకే వస్తారు. చంద్రబాబును అందులో నుండి వేరు చేయలేం. ఇది జగమెరిగిన సత్యం.

ప్రజల కోసం చంద్రబాబు సొంత ఆస్తులను అమ్మిన దాఖలాలు లేవు. ప్రజలు పన్నులు రూపంలో కట్టిన సొమ్మునే ఆయన జల్సాగా అనుభవిస్తున్నాడు. మరి ప్రజల సొమ్మును ఆయన తింటూ నా సొత్తు తింటున్నారని ప్రజలను ఏ విధంగా బెదిరిస్తారు. రోడ్లేసినా, పింఛన్‌లిచ్చినా, రూపాయికి కిలో బియ్యం ఇచ్చినా ప్రజలు కట్టే పన్నుల నుండే ఇస్తున్నారు గాని ఏ నాయకుడి ఆస్తులు అమ్మి ఇవ్వడం లేదు.

తాను చేసిన అరకొర పనులకే చంద్రబాబు ఇలా ప్రజలను బెదిరిస్తుంటే ప్రజల గుండెల్లో నిలిచిపోయేలా పనులు, పథకాలు అమలు చేసిన స్వర్గీయ ఇందిరా గాంధీ, పి.వి.నరసింహారావు, వాజ్‌పేయి, ఎంజీఆర్, ఎన్టీఆర్, వై.యస్.రాజశేఖర రెడ్డి, జయలలిత లాంటి నాయకులకు ప్రజలు జీవితాంతం ఓట్లేస్తూనే వుండాలి. వీళ్లు కూడా వాళ్ల సొంత డబ్బులతో పథకాలు చేపట్టలేదు. ఎవరు మంచి పనులు చేసినా అవి ప్రజల డబ్బుతోనే చేసారు. కాకపోతే వాళ్ళు ప్రతి పైసాను ప్రజలకు ఉపయోగపడేలా ఖర్చుపెడితే, చంద్రబాబు పెట్టే ఖర్చుంతా కూడా తన వారిని దృష్టిలో పెట్టుకునే ఖర్చు పెడుతున్నట్లుగా ఉంటుంది.

ఈ దేశంలో ప్రజలెవరూ నాయకులకు ఋణపడి వుండరు. ప్రజల సొమ్మును తిన్న నాయకులే ప్రజల పట్ల కృతజ్ఞులై వుండాలి. చంద్రబాబు ముందు ఆ సంగతి తెలుసుకోవాలి.

## కావలి వైకాపాలో...
# చిచ్చుపెట్టిన మేకపాటి!





**నెల్లూరు ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి పెద్దగా మాట్లాడడు. మాట్లాడిన చోట ఏదో ఒక వివాదం తెస్తుంటాడు. ఇంకా ఎన్నికలకు దాదాపు రెండేళ్ల గడువుంది. అప్పటికి ఎవరు ఏ పార్టీలో వుంటారో, ఏ సీటును ఎవరు తెచ్చుకుంటారో తెలియదు. అప్పటి రాజకీయ పరిణామాలను ఇప్పుడే వూహించలేము. కాబట్టి ఫలానా సీటు ఫలానా ఆయనకే అని చెప్పడం కరెక్ట్ కాదు. అది కూడా మేకపాటి రాజమోహన్‌రెడ్డి చెప్పడం సముచితం కాదు. ఆయన వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీకి అధ్యక్షుడు కాదు పార్టీ అభ్యర్థులను ప్రకటించడానికి. పార్టీ అధ్యక్షుడే అభ్యర్థుల విషయమై నోరెత్తడం లేదు. ఇప్పుడంత అవసరం కూడా లేదు. ముందు చేయాల్సిన పని పార్టీని పటిష్టం చేయడం. ప్రభుత్వ బలహీనతల్ని ప్రజల్లో బాగా ప్రచారం చేసి ప్రయోజనం పొందడం. మేకపాటి ఆ విషయాన్ని వదిలేసి ఇతర విషయాల మీద మనసు పెడుతున్నాడు.**

కావలి నియోజకవర్గ ప్లీనరీలో వచ్చే ఎన్నికల్లోనూ సిటింగ్ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డే అభ్యర్థిగా వుంటాడని ఎంపి మేకపాటి ప్రకటించడం నియోజకవర్గంలోని పార్టీ నాయకుల మధ్య చిచ్చు రేపింది. రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డికి అప్పుడే మీరు సీటు ఎలా ఖరారు చేస్తారంటూ మాజీఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, వంటేరు వేణుగోపాలరెడ్డిలు నిరసన గళం విప్పారు. వీళ్లిద్దరు కూడా కావలి టిక్కెట్ రేస్‌లో వున్నారు. అసెంబ్లీ సీటన్నాక ఒకరికి నలుగురు నాయకులు ప్రయత్నించడం సహజం. అయితే ఎన్నికల సమయంలో వివిధ సమీకరణలను పరిగణనలోకి తీసుకుని అభ్యర్థిని ఎంపిక చేయాల్సి వుంటుంది. అలా ఒకరిని ఎంపిక చేసేటప్పుడు మిగతా ఆశావాదులను పిలిపించుకుని మాట్లాడి ఒప్పించాల్సి వుంటుంది. వారు కూడా పార్టీ కోసం పనిచేస్తేనే కదా అభ్యర్థి గెలిచేది. ఒక అభ్యర్థి ఎంపికలో ఇంత తతంగం ఉంటుంది. అభ్యర్థిని పార్టీ అధ్యక్షుడు ప్రకటిస్తేనే మిగతా నాయకులు అంగీకరిస్తారు. అంతేగాని పార్టీ అభ్యర్థులను ఖరారు చేయడానికి రాజమోహన్‌రెడ్డి ఎవరు? వచ్చే ఎన్నికల్లో ఆయన సిటింగ్ సీటే ఆయనకు గ్యారంటీ వుండదు. ఆయన ఇంకొకరి సీటును ఖరారు చేయడమేమిటి? ఇలాంటి నోటి దూలే ప్రశాంతంగా వున్న పార్టీలో వర్గ చిచ్చు రేపుతుంది.

2014 ఎన్నికలప్పుడు కూడా మేకపాటి జిల్లా పార్టీలో ఇలాంటి కంపునే రేపాడు. అధిష్టానంతో సంబంధం లేకుండానే పలువురు నాయకులకు సీట్లిస్తానని హామీ ఇచ్చి వారిని రెచ్చగొట్టాడు. నెల్లూరు రూరల్‌లో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి వ్యతిరేకంగా ఆనం వెంకటరమణారెడ్డిని, నెల్లూరు నగరంలో అనిల్‌కుమార్ యాదవ్‌కు వ్యతిరేకంగా అజీజ్‌ను, వెంకటగిరిలో కొమ్మి లక్ష్మయ్యనాయుడుకి బదులుగా మరో నాయకుడిని ఆయన రెచ్చగొట్టాడు. సీట్లిప్పిస్తానని వాళ్ళను తన చుట్టూ తిప్పించుకున్నాడు. దానివల్లే ఆరోజు పార్టీలో అంతర్గత కలహాలు వచ్చాయి. మళ్ళీ మేకపాటి గతంలో చేసిన పొరపాటునే పునరావృతం చేస్తున్నాడు. ఇది ఎంతమాత్రం పార్టీకి మంచిది కాదు.

## కల్పవృక్షం, కామధేనువు లాంటి
# చెక్‌పోస్ట్‌కు చెక్!



**బి.వి.పాలెం ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్ట్... ఇప్పటివరకు ఇది ఉమ్మడి రాష్ట్రాల సరిహద్దు తనిఖీ కేంద్రం. జూలై 1వ తేదీ నుండి ఇది ఇక చరిత్ర గర్భంలో కలిసిపోనుంది. జూలై 1వ తేదీ నుండి జిఎస్‌టి అమలులోకి రానుండడంతో ఈ చెక్‌పోస్ట్ కథ ముగిసిపోనుంది.**

నిజంగా ఈ చెక్‌పోస్ట్‌ది పెద్దచరిత్రే అనుకోవచ్చు. ఈ చెక్‌పోస్ట్ వద్ద ఇంత కాలం వాణిజ్యపన్నులు, రవాణా, పోలీసుశాఖాధికారులు విధులు నిర్వహిస్తుండేవాళ్ళు. ఈ చెక్‌పోస్ట్ వద్ద పోస్టింగ్ కోసం ఆయా శాఖల్లో పైరవీలు బాగానే జరిగేవి. ఇక్కడ పోస్టింగ్ అంటే రోజూ మంచి రాబడి వున్నట్లే! పైఅధికారులకు లక్షల్లో లంచాలు ఇచ్చి ఇక్కడ పోస్టింగ్ వేయించుకునేవాళ్ళు. భారీగా ముడుపులు ముట్టజెప్పడంతో పాటు రాజకీయంగా పలుకుబడివున్న వాళ్ళకే ఇక్కడ పోస్టింగ్ పడేది. ఇక్కడ పని చేసిన చిన్న ఉద్యోగులు కూడా కోట్లలో సంపాదించివున్నారు. ఈ చెక్‌పోస్ట్ మీద ఎన్నిసార్లు అవినీతి నిరోధక శాఖాధికారులు దాడులు చేసారో లెక్కేలేదు. అయినా ఇక్కడ అవినీతి అన్నది ఎప్పుడూ మూడు పువ్వులు, ఆరు కాయలుగానే సాగుతుండేది. ఎన్నోఏళ్లుగా ఎన్నో వేలమంది అధికారులు, సిబ్బందిని లక్షాధికారులను, కోటీశ్వరులను చేసిన ఈ చెక్‌పోస్ట్ ఇక గత అవినీతి చరిత్రకు సాక్ష్యంగా మిగిలిపోనుంది.

అధునాతన గృహోపకరణాలకు చిరునామా
అమ్మ ఫర్నిచర్ మాల్
మినీబైపాస్‌రోడ్, నెల్లూరు.
Latest & New Models
ప్రతి కొనుగోలు పై డిస్కౌంట్ కలదు




Edited, Published, Printed & Owned by **THUNGA SIVAPRABHATH REDDY**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at **Roopa Graphics**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-**THUNGA SIVAPRABHATH REDDY,** Executive Editor-**G.SREENIVASULU REDDY**. e-mail: roopagroup@yahoo.com